



# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 23-04-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 190 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఆక్సిజన్ సరఫరాపై మోదీ సమీక్ష



దిల్లీ: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఆక్సిజన్ కొరత ఏర్పడిన వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆక్సిజన్ సరఫరా, ఉత్పత్తి తదిరత అంశాలపై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించారు. ఆక్సిజన్ అక్రమ నిల్వలపై రాష్ట్రాలు చర్యలు తీసుకోవాలని మోదీ ఈ సందర్భంగా సూచించారు. వివిధ రాష్ట్రాలకు ఆక్సిజన్ సరఫరా సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చాలా రాష్ట్రాల నుంచి ప్రాణవాయువుకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఆక్సిజన్ ఉత్పత్తి పెంచే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మోదీ కోరినట్లు ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

ప్రయివేటు, ప్రభుత్వ స్టీల్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆక్సిజన్ ఉత్పత్తిదారుల సహకారంతో గత కొద్ది రోజులుగా లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ లభ్యత రోజుకు దాదాపు 3,300 మెట్రిక్ టన్నుల మేర పెరిగినట్లు పీఎంవో ప్రకటనలో పేర్కొంది. 20 రాష్ట్రాలకు డిమాండ్‌కు మించి సరఫరా చేసినట్లు తెలిపింది. సుదీర్ఘ దూరం పంపే ట్యాంకర్ల కోసం రైల్వేను ఉపయోగిస్తున్నట్లు పేర్కొంది.

# మొబైల్ టీంలు ద్వారా పరీక్షలు

## మొబైల్ టీంల వెంటే ఆంబులెన్స్ లు

- 24/7 హెల్ప్ డెస్క్ పని చేయాలి
- ప్రతి ఆసుపత్రిలో ఒక నోడల్ అధికారి, ఆసుపత్రుల్లో 3 షిఫ్టులు ఉండాలి
- కోవిడ్ కేంద్రాల్లో ఆంబులెన్స్ లు ఉండాలి

జిల్లా కలెక్టర్ వి. వినయ్‌చంద్ వెల్లడి



విశాఖపట్నం : మొబైల్స్ టీంలు ద్వారా కోవిడ్ పరీక్షలు చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో కోవిడ్-19 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కోవిడ్ నియంత్రణపై జిల్లా కరోనా వైరస్ కంట్రోల్ టీమ్స్ తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ టీంల వెంటే ఆంబులెన్స్ లు ఉండాలన్నారు. పరీక్షలు కోవిడ్ నిర్ధారణ అయితే ప్రైమరీ కాంటక్టులను గుర్తించాలని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయం చేసుకోవాలని చెప్పారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో టీంలు ఉన్నాయన్నారు. ఇంటింటికి వెళ్లి జ్వరం, వోళ్లు నొప్పులు, గొంతునొప్పి వంటి లక్షణాలు ఉండే వారిని గుర్తించాలని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో 10 పి.హెచ్.సి.ల్లో మొబైల్ టీంలు పరీక్షలు చేస్తాయని వివరించారు. కమిటీలో జివియంసి కమీషర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ ఉంటారని పేర్కొన్నారు. కోవిడ్ లక్షణాలు ఉన్న వారిని కెజిహెచ్, ఇఎన్ టి. ఆసుపత్రులకు పంపాలన్నారు. ప్రైమరీ కాంటాక్ట్ లను గుర్తించేందుకు 20 టీంలు ఉంటాయని చెప్పారు. శ్యాంపిల్స్

తరువాయి 2లో..

# మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు

## కరోనా కట్టడి చర్యలపై ముగిసిన కేబినెట్ సబ్ కమిటీ భేటీ

### కరోనా కట్టడి, వ్యాక్సినేషన్, పర్యవేక్షణ అంశాలపై సమీక్ష



అమరావతి: కరోనా కట్టడి చర్యలపై కేబినెట్ సబ్‌కమిటీ భేటీ ముగిసింది. మంత్రి ఆళ్ల నాని నేతృత్వంలో ఐదుగురు మంత్రులతో ఏర్పాటైన కమిటీ.. మూడు గంటల పాటు కీలక అంశాలపై చర్చించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులను

తరువాయి 2లో..

# కోవిడ్ కట్టడిలో ఏపీ ముందంజ

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

అనంతపురం: కొవిడ్ చికిత్సకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలనే ప్రైవేటు ఆస్పత్రులు అమలు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశించారు. వీటిని పర్యవేక్షించడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కరోనా నివారణ చర్యలపై అనంతపురం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో మంత్రి గురువారం సమీక్ష నిర్వహించారు. గత ఏడాది మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో తీసుకున్న చర్యలు.. ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. గత ఏడాది కరోనా వైరస్ అందరికీ కొత్త కావడంతో వైద్యం అందించడం, టెస్టింగ్ వంటి విషయాల్లో తడబడ్డామన్నారు. కానీ,

తరువాయి 2లో..

# ఆక్సిజన్ విషయంలో

# రాష్ట్రానికే తొలి ప్రాధాన్యత

## రాష్ట్ర అవసరాల తర్వాతే ఇతర రాష్ట్రాలకు సరఫరా

### మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి

అమరావతి: రాష్ట్రంలో ఆక్సిజన్ కొరత లేదని పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆక్సిజన్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కే తొలి ప్రాధాన్యత అని, రాష్ట్ర అవసరాల తర్వాతే ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తామని తెలిపారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు జిల్లాలకు యుద్ధ ప్రాతిపదికన ఆక్సిజన్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. మెడికల్ ఆక్సిజన్ సరఫరాపై క్షేత్రస్థాయి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఏపీలో 40 రకాల పరిశ్రమల ద్వారా 510 ఎంటీ మెడికల్ ఆక్సిజన్ తయారీ చేస్తున్నామన్నారు. రోజూ 300 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ ఉత్పత్తి లక్ష్యమని పేర్కొన్నారు. ఆక్సిజన్ సరఫరాపై గురువారం ఆయన సమీక్ష జరిపారు.

ఈ సమీక్షలో మంత్రి హెూం శాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం జవ్వాది, వైద్య శాఖ, ఆక్సిజన్ సరఫరాకు సంబంధించిన నోడల్ అధికారి, 13 జిల్లాల పరిశ్రమల శాఖ అధికారులు, ఆర్ఐఎన్ఎల్, ఎల్లెన్ బెర్రీ తదితర పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే పరిశ్రమల వివరాలను మంత్రి మేకపాటికి పరిశ్రమల శాఖ డైరెక్టర్ జవ్వాది సుబ్రహ్మణ్యం వివరించారు.



ప్రస్తుతం రాష్ట్రంలో కరోనా ఉధృతి, ఆక్సిజన్ అవసరాలు, మొదటి వేవ్‌లో వినియోగించిన ఆక్సిజన్ సామర్థ్యాలపై పరిశ్రమల శాఖ డైరెక్టర్ ప్రజంటేషన్ ఇచ్చారు. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఆక్సిజన్ వినియోగం, ఉత్పత్తి, అవసరాలపైనా మంత్రి చర్చించారు.

## మెడికల్ ఆక్సిజన్ అందిస్తూ... ఆయుష్షు పోస్తూ...

# దేశ ప్రజలకు సేవలందిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్



గాజువాక : నష్టాలు బాట పడుతుందని అమ్మే యాలని కేంద్ర తీసుకున్న నిర్ణయానికి కేంద్రం సిగ్గు పడేలా.. కోవిడ్ సమయంలో ప్రాణాలు నిలబెట్టిన స్టీల్‌ప్లాంట్ సెకెండ్ వేవ్ కూడా తన సేవలను కొనసాగిస్తోంది. ఎందరికో ప్రాణవాయువుగా నిలుస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ మానవతా దృక్పథంతో ముందడుగు వేస్తోంది. గతేడాది కరోనా సమయంలో ఆంధ్రా, తెలంగాణకు ఆక్సిజన్ అందించింది, గురువారం మహారాష్ట్రకు ఆక్సిజన్ పంపేందుకు ప్రత్యేకంగా ఏడు ట్యాంకర్లు రైలుపై రావడంతో ఆతయా ట్యాంకర్లును దింపి, మళ్లీ ఆక్సిజన్ లోడ్ చేసేందుకు అనువుగా ప్రత్యేకమైన ర్యాంప్‌ను ఏర్పాటు చేశారు. రోల్ ఆన్ రోల్ ఆఫ్ సేవలను సులభతరం చేసేందుకు ఈ చర్యలు చేపట్టారు. గురువారం తెల్లవారు జామున విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఆయా రైలు చేరుకోవడంతో 150టన్నుల ఎల్ఎంవో కంటే ఎక్కువ మోసే సామర్థ్యం కలిగిన ఏడు క్రయోజెనిక్ ట్యాంకర్లు రానున్నాయి. మహారాష్ట్రకు కొవిడ్ రోగుల వైద్య అవసరాలను తీర్చడానికి బయలదేరే మందు ప్రొటోకాల్ ప్రకారం చేపట్టే కార్యక్రమంలో వాటిని ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ పూర్తియ్యేందుకు దాదాపు 20 నుంచి 24 గంటల సమయం పడుతుంది. గ్రీన్‌ఛానల్ ద్వారా ఈ ట్యాంకర్లును పంపించనున్నారు.

గతేడాది

తరువాయి 2లో..







# కోవిడ్ దృష్ట్యా జాబ్ మేళా వాయిదా

- యువత అధైర్యపడాల్సిన అవసరం లేదు
- కొద్ది వారాల్లో జాబ్ మేళా నిర్వహించే తేదీలను అధికారికంగా ప్రకటిస్తాం
- రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు వాయిదా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి

విశాఖపట్నం : ప్రస్తుతం నెలకొన్న కోవిడ్ పరిస్థితుల దృష్ట్యా ఈ నెల 24 నుండి ప్రారంభం కానున్న మెగా జాబ్ మేళా తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం విజయసాయిరెడ్డి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న కొద్ది వారాల్లో జాబ్ మేళా నిర్వహించే తేదీలను అదికారికంగా ప్రకటిస్తామని అన్నారు.

నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే మొదటిగా ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రగతి భారత్ ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 24, 25 తేదీలలో విశాఖపట్నంలోని ఆర్ కే బీచ్ లో గల ఆంధ్రాయూనివర్శిటీ కన్వెన్షన్ హాలులో, ఈ నెల 25న విజయ నగరం జిల్లా పార్వతీపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో, మే 2న శ్రీకాకుళంలోని 80 అడుగులు రోడ్డులోగల ఆనందమాయి కన్వెన్షన్ హాలులో పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళా నిర్వహించతల పెట్టామని వెల్లడించారు. అయితే ప్రస్తుత సెకండ్ వేవ్ మూలంగా కోవిడ్ ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అధికారులు , వైద్య నిపుణులు సూచనల మేరకు జాబ్ మేళాను తాత్కాళికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత అధైర్యపడాల్సిన అవసరం లేదని కొద్ది వారాల్లో జాబ్ మేళా తేదీలు ప్రకటిస్తామని అన్నారు.



ఈ జాబ్ మేళాలో సుమారు 50 ప్రఖ్యాత కంపెనీలు పాల్గొననున్నాయని, 4000 మంది నిరుద్యోగులను ఉద్యోగ అవకాశం లభించనుందని అన్నారు. జాబ్ మేళాకు హాజరుకానున్న అభ్యర్థుల సంబందిత వైబ్ సైట్ www.ysrcpjobmela.com లో రిజిస్టర్ చేసుకొని వాయిదా పడ్డ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కోవిడ్ తీవ్రత తగ్గిన వెంటనే సాధారణ పరిస్థితుల నడుమ మెగా జాబ్ మేళా నిర్వహించి, నిరుద్యోగల కల సాకారం చేయనున్నామని అన్నారు.

కోవిడ్ నిబందనలను విధిగా పాటించి వైరస్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# శ్రీకాకుళంలో 6గంటల వరకే దుకాణాలు

## మార్నింగ్, మేట్నీ షో లకు మాత్రమే సినిమా హాళ్లు పరిమితం

శ్రీకాకుళం : శ్రీకాకుళం నగరంలో శుక్రవారం నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే దుకాణాలు తెరచుటకు వ్యాపార వర్గాలు అంగీకరించాయి. శ్రీకాకుళం నగర వర్తకులతో గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె నివాస్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ శ్రీకాకుళం నగరం హై రిస్క్ లో ఉందన్నారు. జిల్లాలో రోజుకు నమోదు అవుతున్న కేసుల్లో శ్రీకాకుళం నుండి దాదాపు 30 శాతం పాజిటివ్ కేసులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయని, యువత కూడా ఐసియులో ఉంటున్న పరిస్థితి నెలకొందని ఆయన చెప్పారు. బుధవారం జిల్లాలో 1,444 కేసులు నమోదు కాగా శ్రీకాకుళంలో 400 కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, చేతులు తరచూ శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. సినిమా హాళ్లను 50 శాతం సామర్ధ్యంతో మాత్రమే నడపాలని ఆయన ఆదేశించారు. ఓబిఎస్ మార్కెట్ ను 80 ఫీట్ రహదారికి మార్పు చేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం పూర్తిగా మూసివేయుటకు సహకరించాలని ఆయన కోరారు. నగర పరిధికి అవతల (అవుట్ స్కర్ట్స్) అనధికారిక వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కొన్ని దుకాణాలలో వెనుక వైపు నుండి వ్యాపారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చెప్పారు. పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ చరిత్రలో గత సంఘటనలు పరిశీలిస్తే సెకండ్ వేవ్ , మూడవ విడత తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో అవగాహన లేదు, ప్రసార మాధ్యమాలు లేవు, ప్రస్తుతం సాంకేతికత ఉందని, ప్రతి విషయం త్వరగా వ్యాపిస్తుందని అన్నారు. యువత స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు. అందరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. మాస్కు, ఫేస్ షీల్డ్ ధరించాలని ఆయన కోరారు. అందరికి వాక్సినేషన్ జరిగితే కేసులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది ఆయన పేర్కొన్నారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, చిన్న దుకాణదారులు తదితర ప్రతి దుకాణదారు వాక్సినేషన్ కోసం దుకాణాలకు వచ్చే వినియోగదారులలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, చిన్న చాట్ బళ్ల వద్ద వైరస్ వ్యాప్తి ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. కరోనా వ్యాప్తి




నివారణకు వ్యాపార వర్గాల సహకారం ఎంతో అవసరం అన్నారు. వ్యాపార ప్రతినిధులు మాట్లాడుతూ సాయంత్రం 6 గంటల తరువాత నగర పరిధికి అవతల (అవుట్ స్కర్ట్స్) అనధికారిక వ్యాపారం జరుగుతుందని, తద్వారా కోవిడ్ వ్యాప్తి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కొన్ని దుకాణాలలో వెనుక వైపు నుండి వ్యాపారం చేసే అవకాశం ఉంటుందని దానిని నివారించాలని వారు సూచించారు. అనధికారిక వ్యవహారాలు తెలియజేయుటకు కాల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివారం కూడా కొద్ది రోజులు సాయంత్రం 6 గంటల వరకు పరిమితం చేయాలని సూచించారు. సినిమా హాళ్ల ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మార్నింగ్, మేటిని షో లకు మాత్రమే షో లను పరిమితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివప్రసాద్, డిఎస్పీ ఎం.మహేంద్ర, పోలీస్ ఇన్స్పెక్టర్ అంబేద్కర్, వివిధ రంగాలకు చెందిన వర్తకులు దుప్పల వెంకటరావు, పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

### మొబైల్ టీంలు ద్వారా పరీక్షలు మొబైల్ టీంల వెంటే అంబులెన్స్ లు

సేకరించేటప్పుడు పూర్తి పేరు, చిరునామా, ఆదార్ నంబర్ తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో అన్ని పి హెచ్ సి , సి హెచ్ సి, ఏరియా ఆసుపత్రులు సిద్ధం చేయాలని చెప్పారు. ఒక్కొక్క డివిజన్ లో సబ్ కలెక్టర్, ఆర్డిఓలతో త్వరితగతిన సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని డా. వసుంధరను ఆదేశించారు. శ్యాంపిల్స్ సేకరించేటప్పుడు పూర్తి వివరాలు సేకరించాలని, రవాణా సౌకర్యం త్వరగా ఏర్పాటు చేయాలని, లేదంటే మరింత మందికి కోవిడ్ విస్తరించే అవకాశం ఉండకుండా చేయాలన్నారు. డేటా ఎంట్రీ సరిగా చేసుకోవాలని చెప్పారు. కోవిడ్ కేర్ కేంద్రాలుగా కొన్ని కళాశాలలు ఉన్నాయని తెలిపారు. కోవిడ్ కేర్ సెంటర్ ల వద్ద శానిటేషన్, విద్యుత్, ఫైర్ క్లియరెన్స్, తదితర సౌకర్యాలు చూసుకోవాలన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లు మెంటైనెన్స్ లో ఏ విధమైన లోపం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ఆహారం, శానిటేషన్, తదితరమైన ఏర్పాట్లు అన్నింటిని సిద్ధం చేసుకోవాలని జోనల్ కమీషనర్ సన్యాసిరావుని ఆదేశించారు.

ప్రతీరోజు ఆసుపత్రులను సందర్శించాలని బి.సి. సంక్షేమ శాఖ డి.డి., జడ్.పి. సిఇఓ లకు తెలిపారు. హెల్ప్ డెస్క్ ప్రతి ఆసుపత్రిలో ఉండాలని, అవి 24/7 పనిచేయాలని, ప్రతి ఆసుపత్రిలో 3 సిప్టులు ఉండాలని చెప్పారు.

ప్రతి ఆసుపత్రిలో తహసిల్ధార్ స్థాయి ఒక నోడల్ అధికారి ఉంటారన్నారు. ప్రతి ఆసుపత్రి యొక్క సమాచారం ఉండాలని పేర్కొన్నారు. పేషెంట్ల అటెండెంట్లు బయట వేచియుంటారని, హెల్ప్ డెస్క్ వారు పేషెంటుయొక్క సమాచారంను అటెండెట్లకు వివరించాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఆక్సిజన్ నిల్వలు ఎంత ఉన్నదీ ఆక్సిజన్ ప్లాంట్ లను సందర్శించాలని ఆక్సిజన్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి ప్రమోద్ కుమార్ రెడ్డిని ఆదేశించారు. ప్రతీ ప్లాంట్ సందర్శించాలన్నారు. రోజు వారీ రిపోర్టులు అన్నింటిని అప్ డేట్ చేసి అందజేయాలని తెలిపారు. కోవిడ్ కేర్ మేనేజ్ మెంట్ షెడ్యూల్ ప్రకారం అన్ని పబ్లిక్ ఆసుపత్రులను విధిగా సందర్శించాలన్నారు. పరీక్షలు చేసిన జాబితాను సేకరించి ఐసోలేషన్

అండ్ హోం ఐసోలేషన్ ఉన్నవారి జాబితాను ముందుగానే సేకరించాలని, కోవిడ్ పాజిటివ్ వచ్చిన వారు ఏ ప్రాంతంలో ఉన్నారో వంటి సమాచారం సేకరించాలని, ఐసోలేషన్ లో ఉన్న వారికి కిట్స్ అందక పోతే సంబంధిత సచివాలయం సిబ్బంది ద్వారా అందజేయాలన్నారు. ప్రతీరోజు వారి ఆరోగ్య సమాచారం తెలుసుకోవాలని డా. ఉమావతికి ఆదేశించారు. 104 జిల్లా కాల్ సెంటర్లు, 1902 కాల్ సెంటర్లు 24/7 గంటలు పనిచేయాలన్నారు. కాల్ సెంటర్ లలో ఒక మెడికల్ ఆఫీసర్ నోడల్ ఆఫీసర్ గా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ నోడల్ అధికారిగా డిఆర్డిఎ పిడి వి. విశ్వేశ్వరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయలక్ష్మి ఉంటారని పేర్కొన్నారు. కాంటాక్ట్ ట్రేసింగ్, కంటైన్ మెంట్ మేనేజ్ మెంట్, లేబ్, తదతర కమిటీలపై చర్చించారు. ఈ సమావేశంలో జివియంసి కమీషనర్ జి. సృజన, జిల్లా జాయింట్ కలెక్టర్-2 పి.అరుణ్ బాబు, ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.వి. సుధాకర్, డిఆర్ఓ ఎ ప్రసాద్, డిఎంహెచ్ఓ సూర్యనారాయణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు

సూచించారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రులు ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు సుచరిత, బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్, ఆదిమూలపు సురేష్, కురసాల కన్నబాబు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు, డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు. కరోనా కట్టడి, వ్యాక్సినేషన్, పర్యవేక్షణ అంశాలపై సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా మంత్రి ఆళ్ల నాని మీడియాతో మాట్లాడుతూ, కోవిడ్ నివారణ చర్యలపై పూర్తిస్థాయిలో చర్చించామని పేర్కొన్నారు. ఆస్పత్రుల్లో మందులు, ఆక్సిజన్ కొరత లేకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. 104 కాల్ సెంటర్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. సీఎం ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తున్నారని ఆళ్ల నాని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆళ్ల నాని హెచ్చరించారు.

### మెడికల్ ఆక్సిజన్ అందిస్తూ... ఆయుష్షు పోస్తూ... దేశ ప్రజలకు సేవలందిస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్

కరోనా ఉధృతి సమయంలో 8842 టన్నుల లిక్విడ్ అక్సిజన్ స్వీల్‌ప్లాంట్ నుంచి పలు ప్రాంతాలకు సరఫరా చేసింది. తొలిసారిగా మహారాష్ట్రకు 150 టన్నుల ఆక్సిజన్ పంపుతోంది. రాష్ట్ర, దేశ అవసరాలకు కోసం స్టీల్‌ప్లాంట్ కార్మికులు రాత్రింబవళ్లు శ్రమించి మెడికల్ ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో కొన ఊపిరితో ఉన్న కోవిడ్ రోగులకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆయుష్షు పోస్తోంది. రోజుకు 60 నుంచి 80 టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ ను సరఫరా చేస్తోంది స్టీల్ ప్లాంట్.

**స్టీల్ ప్లాంట్‌లో ఆక్సిజన్ ఎందుకు ఉత్పత్తి చేస్తారు?**

విశాఖ ఉక్కు కర్మాగారంలో ఉత్పత్తి కోసం ప్రతి దశలోనూ ఆక్సిజన్ వినియోగించాల్సి ఉంది. దీని ఆక్సిజన్ తయారీ యూనిట్ అత్యంత జాగ్రత్తల మధ్య పనిచేస్తోంది. ఇక్కడ మొత్తం 5 ఎయిర్ సెపరేషన్ యూనిట్లు ఉన్నాయి. ఉక్కు తయారీలో ప్రతి చోటా బ్లాస్ట్ ఫర్నేస్‌లోనూ, ఆక్స్‌డేషన్ ప్రక్రియలోనూ ఆక్సిజన్ వినియోగించాల్సి ఉంటుంది. ఇదంతా స్టీల్ ప్లాంట్ తన అవసరాల కోసం తయారు చేసుకుంటుంది. ఇప్పటికే ఈ సదుపాయం స్టీల్ ప్లాంట్ లో ఉండడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వినతి మేరకు కోవిడ్ బాధితుల ప్రాణాలు కాపాడేందుకు అవసరమైన మెడికల్ ఆక్సిజన్ తయారీకి విశాఖ స్టీల్ ప్లాంట్ పెద్ద మనసు చాటుకుంది. ఇప్పటి వరకు సరఫరా చేసిన 4వేల టన్నుల ద్రవ రూప ఆక్సిజన్‌కు అనదం రాష్ట్రప్రభుత్వ అభ్యర్థన మేరకు ఉత్పత్తి చేసి అందిస్తోంది. రోగులను కాపాడేందుకు తన వంతు సాయంగా అతి తక్కువ ధరకే ఆక్సిజన్ అందిస్తోంది

### కోవిడ్ కట్టడిలో ఏపీ ముందంజ

ప్రస్తుతం ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కొవిడ్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు మంత్రికి వివరించారు.

అనంతరం బుగ్గన మీడియాతో మాట్లాడారు. కొవిడ్ నియంత్రణలో ఏపీ దేశంలోనే ముందంజలో ఉందన్నారు. రాష్ట్రంలో కరోనా నివారణకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రుల బృందం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఖర్చుకు వెనకాడకుండా ప్రజలకు అవసరమైన వైద్యం అందించాలని సీఎం సూచించినట్లు చెప్పారు. అవసరమైన ప్రాంతాల్లో అన్ని వసతులతో కొవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న మందుల కొరతను అధిగమిస్తామన్నారు. అనంత జిల్లా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కరోనా కొత్తగా రూపాంతరం చెందడంతో కొత్త ఔషధాలు, నూతన వైద్య విధానాలను అవలంబించాల్సి వస్తోందని.. అందుకు తగ్గట్టుగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. కొన్ని ప్రాంతాల్లో వైద్యుల కొరత ఉందని, దాన్ని పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు తీసుకుంటామని బుగ్గన తెలిపారు.

# విశాఖలో రౌడీషీటర్ హత్య...






విశాఖపట్నం: రౌడీషీటర్ గనగళ్ల శ్రీనివాస్ (40) గురువారం తెల్లవారుజామున దారుణహత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతడి తల చిట్లేలా, శరీరంపై తీవ్ర గాయాలయ్యేలా కొట్టి చంపేసినట్టు తెలుస్తోంది. కొబ్బరితోట సమీపంలోని మనోరమ థియేటర్ వద్ద నివసించే శ్రీను తండ్రి అచ్చారావు. వాడబలిజ సామాజిక వర్గానికి చెందిన శ్రీను కొన్నాళ్లగా మానసికంగా కూడా బాధపడుతున్నట్టు తెలిసింది. అక్కడి శ్మశాన వాటికతో పాటు పలు చోట్ల అల్లరిచిల్లరిగా తిరిగుతుంటాడని, శవాల్ని దహనం చేసి వచ్చిన సొమ్ముతో మద్యం సేవిస్తుంటాడని పోలీసులు చెబుతున్నారు. చెత్త, తుక్కు సేకరించి అమ్ముతుంటాడన్నారు. రాత్రి వేళ రోడ్లపై తిరుగుతూ కనిపించివారిని బెదిరించి సొమ్ము వసూలు చేయడం ఆయనకు అలవాటేనంటున్నారు. ఈ నేపథ్యంలో కంచరపాలెం స్టేషన్ పరిధిలోని పైడిమాంబ గుడి వద్ద అనుమానాస్పద స్థితిలో గురువారం ఉదయం శవమై కనిపించాడు. శ్రీనివాస్‌పై గతంలో టూటౌన్, పీఎంపాలెం హార్బర్, కంచరపాలెం తదితర పోలీస్‌స్టేషన్లలో దొంగతనం, దోపిడీ సహా సస్పెక్ట్/రౌడీషీట్లున్నాయి. మొత్తం ఏడు కేసులు నమోద్కై ఉన్నట్టు తెలిపారు.

**అవయవాల కోత..**

శ్రీను మృతిచెందిన తీరు చూస్తుంటే పోలీసులకు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరితోనో తీవ్రంగా విభేదించడంతో శ్రీను అవయవాలను కోసేసినట్టు తెలుస్తోంది. సౌత్ ఏసీపీ పెంటారావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు.

సీఐ కృష్ణారావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఇదిలా ఉంటే విచారణ చేపట్టామని, పూర్తి వివరాలు రావాల్సి ఉందని పోలీసులు చెప్పారు. ఘటన స్థలానికి క్రైం ఏ.సీ.పి పెంటారావు పరిశీలించారు.

### గిరిజన సంఘం గిరిజన మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన




అరకులోయ : మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నిరసన తెలుపుతూ టు జియో నెంబర్ వద్దు చేసి బుధవారంనాటికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా అరకులోయ మండల కేంద్రంలో గిరిజన నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సురేంద్ర మాట్లాడుతూ గత యేడాది తీవ్రమైన కరోనా లాక్డౌన్ సమయమైన ఏప్రిల్ 22 2020 దిన సుప్రీంకోర్టు జెన్స్ ఈ ప్రాంతంలో స్థానిక గిరిజనులకు రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు ను రద్దు చేసి ఏడాది పూర్తి అయింది గిరిజన సంఘం సుప్రీం కోర్టులో జిఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలని ఓ పిటిషన్ దాఖలు టి కి న్యాయం జరగలేదు కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకొని జియో నెంబర్ 3 ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేయడం అయింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చిన్నబాబు సుంకరమెట్ట సర్పంచ్ కె రామారావు పాల్గొన్నారు.

# రానున్న రెండు వారాలు కీలకం



శ్రీకాకుళం : ప్రతి పాజిటివ్ కేసును కూడా గుర్తించాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. అరసవల్లి, ఎల్.బి.ఎస్ కాలనీ, దండువీధి ప్రాంతంలో కంటైన్మెంట్ జోన్లలో జిల్లా కలెక్టర్ గురువారం పర్యటించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తులతో మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. మందులు సక్రమంగా వాడాలని, తద్వారా త్వరగా కొలుకుంటారని ధైర్యం చెప్పారు. అనంతరం సచివాలయాల్లో వాలంటీర్లతో సమీక్షించారు. వాలంటీర్లు రోజువారి చేస్తున్న ఫీవర్ సర్వే పత్రాలను పరిశీలించారు. వాలంటీర్లు బాగా పనిచేస్తున్నారని, మరి కొద్ది రోజులు ఇదే పనితీరు కొనసాగించాలని ఆయన అన్నారు. పాజిటివ్ కేసులతో స్వయంగా మాట్లాడి ధైర్యం నింపాలని సూచించారు. కరోనా ఎవరికైనా రావచ్చని జిల్లా కలెక్టర్ అన్నారు. ఫీవర్ సర్వే పక్కాగా చేయాలని ఆదేశించారు. రోజుకు కనీసం ఒక కేసును గుర్తించాలని ఆదేశించారు. శ్రీకాకుళం నగర పరిధిలో 30 శాతం మేర పాజిటివ్ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న రెండు వారాలు చాలా కీలకం అన్నారు. ఒక్కరూ కూడా మరణించకూడదని, సీరియస్ కేసులు రాకూడదని ఆయన స్పష్టం చేసారు. ప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని గాలించాలని ఆదేశించారు. ప్రైమరీ కాంటాక్ట్ లను గుర్తించి, టెస్టింగ్ చేయాలని సూచించారు. వాలంటీర్లు అందరూ టీకా రెండు డోసులను వేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

టీకా వేసుకున్న వారికి 0.03 శాతం మాత్రమే పాజిటివ్ రావడానికి అవకాశం ఉందని తెలిపారు. కరోనా లక్షణాలు ఉన్న ఎవ్వరిని విడిచిపెట్టారాదని కలెక్టర్ స్పష్టం చేసారు. జ్వరం, దగ్గు మాత్రమే కాకుండా నీరసం, విరేచనాలు, కీళ్ళ నొప్పులు తదితర లక్షణాలు కూడా కరోనా కు కారణం అని గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ఎక్కువగా సందర్శించాలని ఆదేశించారు. **వాక్సిన్ కొరత లేదు** : కోవిడ్ వాక్సిన్ కొరత లేదని జిల్లా కలెక్టర్ నివాస్ తెలిపారు. కోవాక్సిన్ వేయించుకున్న వారికి 4 వారాలు తరువాత, కోవిషీల్డ్ వేయించుకున్నవారికి 6 వారాల తరువాత రెండవ డోస్ కు అర్హులని ఆయన వివరించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా రెండవ డోస్ ఇవ్వడం జరుగుతోందని చెప్పారు. వాక్సిన్ వేసుకున్న తరువాత కూడా మాస్కు ధారణ, భౌతిక దూరం పాటించడం, చేతులు తరచూ శుభ్రపరచడం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమీషనర్ కె.శివప్రసాద్, డిఎస్పీ ఎం.మహేంద్ర, తహసీల్దార్ వై.వి ప్రసాద్, పోలీసు ఇన్స్పెక్టర్ అంబేద్కర్, అరసవల్లి వైద్య అధికారి డా.స్వర్ణలత, ఆరోగ్య కార్యదర్శి కుమారి, పార్వతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో విద్యా సంస్థలకు సెలవులు



శ్రీకాకుళం : పలాస నియోజకవర్గంలోని అన్ని స్కూళ్లు, కాలేజీలు తమ సంస్థలకు ఈ నెల 30వ తేదీ వరకు తాత్కాలికంగా సెలవులు ప్రకటించుటకు ముందుకు వచ్చాయని మంత్రి డాక్టర్ సీదిరి ప్రకటించారు.

పలాస తహసీల్దార్ కార్యాలయంలో గురు వారం నియోజకవర్గ పరిధి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఇప్పటికే ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని 10వ తరగతి నుండి పై తరగతులకు యధావిధిగా తరగతులు నిర్వహణకు నిర్ణయం తీసుకున్నప్పటికీ పలాస నియోజకవర్గ పరిధిలో కోవిడ్ విజృంభన తీవ్ర స్థాయిలో ఉన్న నేపథ్యంలో బావి భారత పౌరులైన విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా వారి తల్లిదండ్రుల నుండి వచ్చిన వినతులు నిమిత్తం ఈ నెల 30 వ తేదీ వరకు వారం రోజుల పాటు సామూహికంగా అన్ని విద్యాసంస్థలు మూసివేయడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ సెలవుల సమయంలో విద్యార్థులకు టైం టేబుల్ ఏర్పాటు చేసి దానికి అనుకూలంగా వారు ఇళ్లలోనే చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అందరూ ఏకీభవిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో....

మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, ఏ.యం.సీ చైర్మన్, పలాస తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, పలాస మండల విధ్యాశాఖాధికారి, పోలీస్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ కోసం స్టీల్‌ప్లాంట్ కు చేరుకున్న ఆక్సిజన్ ట్యాంకర్లు



గాజువాక: మహారాష్ట్ర నుంచి మెడికల్ లిక్విడ్ ఆక్సిజన్ కోసం బుధవారం రాత్రి ఏడు ట్యాంకర్లు విశాఖ స్టీల్ ప్లాంట్ కు చేరుకున్నాయి. ట్యాంకర్లు భద్రత పరిశీలించిన అనంతరం అత్యంత భద్రతా ఏర్పాట్ల మధ్య ఆక్సిజన్ నింపుతున్నారు. వంద టన్నుల ఆక్సిజన్ను గురువారం సాయంత్రం మహారాష్ట్రకు పంపించనున్నారు. నాలుగు ట్యాంకర్లలో 16 టన్నుల చొప్పున 64 టన్నులు, మూడు ట్యాంకర్లలో 13 టన్నులచొప్పున 39 టన్నులు. మొత్తం 103 టన్నులు ఆక్సిజన్ పంపించే పనిలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు నిమగ్నమయ్యారు.

# ఘనంగా బంగారుమాంబ పండుగ

## అమ్మవారిని దర్శిచుకున్న సర్పంచ్ గొర్లి అమ్మలు



పరవాడ : పరవాడ మండలం గొర్లివానిపాలెం పంచాయితీ లో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ బంగారుమాంబ అమ్మ వారి పండగ గురువారము అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు వేకువ జామునుండే అమ్మవారిని దర్శించుకోని పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని నూతన గ్రామ సర్పంచ్ గొర్లి అమ్మలు , వైస్సార్ సీపీ నాయకులు గొర్లి గోపి, ఉప సర్పంచ్ గొర్లి రామారావు, మాజీ సర్పంచ్ గొర్లి ఎరుకు నాయుడు, గొర్లి శ్రీనివాస్, సిహెచ్ రామా రావు, గొర్లి శివాజీ, మూర్తి, రాయవరపు సన్యాసిరావు తదితరులు అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము సాయంత్రము ఏర్పాటు చేయబడిన పలు సంస్కృతి కార్యక్రమాలు ప్రజలును ఎంతగానో అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కును కాపాడుకుందాం

## కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా పోరాటం చేస్తాం

*బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్‌రావు*



విశాఖపట్నం : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్ రావు ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో బీసీ సంక్షేమ సంఘం వెన్నుదన్నుగా నిలిచి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా పోరాటం చేస్తామని తెలిపారు. కులమతాలకతీతంగా విశాఖ ఉక్కు ను కాపాడేందుకు పోరాటం చేస్తున్న వారందరికీ బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయాలని కుట్ర పూరితంగా బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా మెల్లమెల్లగా ప్రభుత్వ సంస్థల అన్నింటినీ కూడా ప్రైవేటుపరం చేస్తే వాటిని తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు.. వేలాది మంది రైతులు కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో భూములు ఇచ్చారని అలాగే 32 మంది కార్మికుల ప్రాణాలు అర్పించారు అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. స్టీల్ ప్లాంట్ కు సొంత నిధులు లేకపోవడం వల్ల నష్టాలు జరుగుతున్నాయన్నారు. గనులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఖాత రు చేయలేదన్నారు.

అక్రమంగా అన్యాయంగా కార్మికుల పొట్ట కొట్టేందుకు స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమవుతున్నారు. విజయసాయి రెడ్డి రాజ్యసభ ప్రస్తావన కూడా చేశారన్నారు. ప్రైవేట్ ఆల్బమ్‌కు అడ్డుకట్ట వేయాలని మాట్లాడారు అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేసేందుకు అనుకూలమా లేదా అన్నది సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ అడ్డుకునే విధంగా బీసీ సంఘాలు అన్ని ఏకమై దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా కూడా తీవ్రమైన ఆందోళన చేయడానికి వెనుకాడే ప్రసక్తి లేదని తెలియజేశారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు కాపాడుకునే పరిస్థితి ఆంధ్రరాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్ర ప్రజలు కానీ కార్మికులు గాని కర్షకులు ప్రజలందరూ గాని కాపాడుకోవాలని అన్నారు.

# శాస్త్రోక్తంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేకం



విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్త దేవాలయం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో ఉదయం 9 గంటలనుండి శాస్త్రోక్తంగా శ్రీ స్వామివారి పట్టాభిషేకం నిర్వహించడం జరిగినది. కోవిడ్-19 నియమ నిబంధనలు కారణముగా పై కార్యక్రమములు అన్నియు పరోక్షంగా నిర్వహించబడినది. సాయంత్రం 6 గంటలకు వేద సభ నిర్వహించబడును.

# విద్యార్థులపై థర్డ్ డిగ్రీ ప్రయోగంపై హోమ్ మంత్రి దృష్టికి...

## సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా నందిగాం దరి జయపురం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో 5 సెల్ ఫోన్లు తస్కరించారేమోనన్న అనుమానంతో విద్యార్థులను బెదిరింపులకు, చిత్ర హింసలకు పాల్పడడమే కాకుండా థర్డ్ డిగ్రీని ప్రవేశపెట్టారన్న వివాదంపై అక్కడి స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని పాత్రపై రాష్ట్ర హోం శాఖ మంత్రి తక్షణమే స్పందించి విచారణకు ఆదేశాలు జారీ చేయాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం కోరారు.

గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ ఈ పాఠశాలలో వివిధ సబ్జెక్ట్ లపై పూర్తి పట్టు సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సెల్ ఫోన్లు సమకూర్చిందని గుర్తు చేశారు. కానీ వీటిలో 5 ఫోన్లు కనిపించలేదని పాఠశాల హెచ్.ఎం. పోలీసులను ఆశ్రయించడంతో అక్కడి పోలీసులు వివిధ చిత్రహింసలు, థర్డ్ డిగ్రీ ప్రవేశపెట్టినట్లు విద్యార్థులే స్వయానా వాపోతున్న తరుణంలో తక్షణమే బాలల హక్కుల చట్టం ప్రకారం తక్షణమే విచారణ జరిపి నివేదిక అనుసరించి పాఠశాల హెచ్.ఎం.హెడ్ కానిస్టేబుల్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతు హోమ్ మంత్రి ఎం.సుచరిత దృష్టికి, రాష్ట్ర ఉన్నతాధికారులు, జాతీయ బాలల హక్కుల కమీషన్ల దృష్టికి లేఖల రూపంలో తీసుకెళ్లినట్లు చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణకు విఘాతం కల్గించేవారిని తమ ఫోరం ఎట్టి పరిస్థితుల్లోనూ చూస్తూ ఉపేక్షించేది లేదని అన్నారు.

# అంబులెన్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు



విశాఖపట్నం : జిల్లాలోని ప్రైవేటు అంబులెన్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే ఆ వాహనాన్ని నెలరోజుల పాటు సీజ్ చేసి రిజిస్ట్రేషనును సస్పెండ్ చేస్తామని తెలియజేయడమైనది.

గురువారం విశాఖనగరంలో ప్రైవేటు అంబులెన్సుల పై మోటారు వాహన తనిఖీదారులు తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలు కొనసాగుతాయి. ఎవరైనా అంబులెన్స్ డ్రైవర్ అధిక ఛార్జీలు వసూలు చేస్తే రవాణాశాఖాధికారులకు ఫిర్యాదు చేయాలని తెలియజేయడమైనది.

# 24న షటిల్ టోర్నమెంట్

మాకవరపాలెం : పరదేశమ్మ పండుగ సందర్భంగా ఈ నెల 24న పెద్దిపాలెంలో మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు బాబు, ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆ రోజు రాత్రి 7 గంటల నుంచి ఈ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందన్నారు. టోర్నీలో పాల్గనేవారు రూ.200 ప్రవేశ రుసుం చెల్లించాలన్నారు. ప్రథమ, ద్వితీయ విజేతలకు రూ.5వేలు, రూ.3వేలు నగదు బహుమతి అందిస్తా మన్నారు. వివరాలకు 9550790883ను సంప్రదించాలని సూచించారు.

# మను పల్లా కు ఎన్టీసిఏ జాతీయ పురస్కారం



విశాఖపట్నం : నగరానికి చెందిన మను పల్లా సేవలు గుర్తిస్తూ ఎన్డిసిఏ (నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ) వారు జాతీయ అవార్డు బహుకరించారు. నగరానికి చెందిన మను పల్లా ఎన్నో ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది లాక్ డౌన్ లో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు కూరగాయల పంపిణీ చేశారు. అన్నదానాలు చేశారు. మూగ జీవాలు కు సైతం సేవ చేశారు. ఇవన్నీ గుర్తించి హైదరాబాద్ కు చెందిన ఎన్డిసిఏ సంస్థ వారు శ్రీ త్యాగరాజ గాన సభలో మను పల్లా కు జాతీయ అవార్డు బహుకరించారు. ఈ సందర్భంగా మను పల్లా మాట్లాడుతూ అవార్డు కు తనను ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. తన సేవలను గుర్తించి ఈ అవార్డు ఇచ్చి ప్రోత్సహించిన ఎన్డిసిఏ అకాడమీ వారు కి ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు. ఈ పురస్కారం తనకు మరింత బాధ్యతను పెంచింది అని రానున్న రోజుల్లో మరింత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

# వైయస్సార్ బీమా పథకంలో అర్హులందరిని చేర్పించాలి

## వెలుగు ఏపిఎం గోవిందరావు



మాట్లాడుతున్న ఏపిఎం గోవిందరావు

గొలుగొండ : వైయస్సార్ బీమా పథకంలో అర్హులందరిని చేర్పించాలని గొలుగొండ వెలుగు ఏపిఎం గోవిందరావు సూచించారు. గురువారం గొలుగొండ మండలం చీడిగుమ్మల 1, 2, పాకలపాడు సచివాలయంలో వైయస్సార్ భీమా పథకంపై వాలంటీర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ భీమా పథకం రెన్యువల్ జరుగుతున్నట్లు తెలిపారు. కుటుంబ యజమాని మరణిస్తే ఆ కుటుంబాన్ని వైయస్సార్ బీమా పథకం ఆదుకుంటుందన్నారు. ప్రజల్లో దీనిపై వాలంటీర్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు గిరి, రమణ, అశోక్, మోహన్, వెలుగు సిసిలు తల్లిబాబు, గోవింద్, విఒఎలు పాల్గొన్నారు.

# నేడు ఎంపీ మాధవి జన్మదినం



ఎంపీ మాధవి

కొయ్యూరు : ఈ నెల 23 శుక్రవారం అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి జన్మదిన సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి కొయ్యూరు మండలంలోని ఎంపి స్వగ్రామం శరభన్నపాలెం గ్రామంలో నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు అందుబాటులో ఉంటారు. కరోనా వ్యాప్తి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ బహిరంగ వేడుకలకు ఆమె దూరంగా ఉంటున్నారన్నారు. ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు అభిమానులు గమనించాలని ఎంపి వర్గీయులు తెలిపారు.

# కొయ్యూరు, రాజేంద్రపాలెంలో భారీ వర్షం

కొయ్యూరు : కొయ్యూరు, రాజేంద్ర పాలెం గ్రామాల్లో గురువారం సాయంత్రం బారి వర్షం కురిసింది. చాలా చోట్ల చెట్లు కూలిపోయాయి. మామిడి, బప్పాయి కాయలు ఈదురు గాలులకు పడిపోవడంతో రైతులు నష్టపోయారు.

# కరాటే కోచ్ చిట్టిబాబును సన్మానించిన

## ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్



సన్మానిస్తున్న దృశ్యం

కొయ్యూరు : నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు తిలకించడానికి అరకు నుంచి కరాటి కోచ్ పాంగి చిట్టిబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ చిట్టిబాబును శాలువాతో సత్కరించి అతి చిన్న వయస్సులో ఇతర దేశాలకు వెళ్లి ఎన్నో అంతర్జాతీయ కరాటే మ్యాచ్ ఆడారన్నారు. రానున్న రోజుల్లో ఇండోనేషియా తరపున కరాటే మ్యాచ్‌లు ఆడటానికి ఎంపికైనందున శివప్రసాద్ అభినందించారు. ఇంతటి ప్రతిభ కలిగిన కోచ్, క్రీడాకారుడు మన న్యప్రాంతంలో ఉండటం నిజంగా అదృష్టమన్నారు.

అనంతరం జెర్సీ(టీషర్టు) అందజేశారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిధి లోతుగెడ్డ సర్పంచ్ అంత్రాడ సునీల్, వైసిపి నాయకులు గొడ్డేటి మహేష్, కుమార్, అశోక్, పండు, గిరి ప్రసాద్, ఎంపిటిసి అభ్యర్థి లోకుల సోమాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ కరోనా కేసులు @ 46

## అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి రాకండి

## పరవాడ సర్పంచ్ సిరపురపు ప్రజలకు విజ్ఞప్తి



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో ఇప్పటివరకు సుమారు 46కరోనాపాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి అని పరవాడ పిహెచ్ వైద్యాదికారి డాక్టర్ రంజిత్ తెలియజేసారు. దీనిపై స్పందించిన పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు గురువారము విజయభాను ప్రతినిధితో మాట్లా డుతూ కరోనామహమ్మారి విలయాతాండవం చేస్తున్న వేళ పరవాడ గ్రామస్తులు అందరూ జరభద్రంగా ఉండాలి అని అన్నారు. ఇప్పటి వరకు సుమారు 46 కరోనా కేసులు నమోదుకాగా ఇద్దరు మృత్యువాత పడ్డారుఅని అన్నారు. ప్రతిఒక్కరు విధిగా మాస్కులు దరించాలి అని కోరారు. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికిరాకూడదుఅని ఒకవేళ బయటికీ వస్తే భౌతికదూరము పాటిస్తూ సానిటైజరును ఉపయోగించాలి అని కోరారు.

# గ్రామాల్లో కరోనాపై అవగాహన కల్పించాలి

## మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ



మాట్లాడుతున్న మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం : గ్రామాల్లో కరోనా వైరస్ పట్ల సర్పంచ్‌లు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లకు, కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

ఈ సంద ర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రస్తుతం కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపధ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండా లన్నారు.

గ్రామాల్లో కరోనా వైరస్‌పై అవగాహన కల్పించాలన్నారు. వేసవి కాలం కావడంతో 100 రోజుల పాటు గ్రామాల్లో జరిగే పారిశుద్యం, తాగునీటి సరపరా, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి మహాలక్ష్మి పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### చెట్ల నీడన పుడమి చల్లన

పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేవి హరిత వనాలే. హరిత వనాలతో స్వచ్ఛమైన గాలి లభిస్తుంది. కాలానుగుణంగా వర్షాలు పడతాయి. నేల క్రమక్షయం తగ్గుతుంది. ఇంధన వనరులు, కలప లభ్యమవు తుంటాయి. ఈ వాస్తవాన్ని గుర్తెరిగిన తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకుని మొక్కలు నాటి పచ్చదనం పెంపొందిస్తూ దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

పర్యావరణ పరిరక్షణ, అడవుల విస్తీర్ణం పెంపుదల కోసం తెలంగాణలో ప్రభుత్వం 2015 నుంచి హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. రాష్ట్రంలో అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యంతో సాగుతున్న కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నది. గత ఆరున్నరేండ్లలో పట్టణాల్లో, పల్లెల్లో, అడవుల్లో సుమారు 200 కోట్లకు పైగా మొక్కలను నాటడంతో రాష్ట్రంలో ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తున్నది. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2015-19 మధ్యకాలంలో లక్షా 85 వేల ఎకరాల్లో పచ్చదనం పెరిగింది. 18 శాతం ఉన్న అటవీ విస్తీర్ణం 24 శాతానికి చేరుకున్నది. హరితహారంలో భాగంగా హైదరాబాదులో 2020 వరకు 2.4 కోట్ల మొక్కలను నాటినట్లు అర్బన్ డే ఫౌండేషన్ పేర్కొన్నది. హైదరాబాద్ అర్బన్ ఫారెస్ట్ పేరుతో తక్కువ విస్తీర్ణంలో మియవాకి పద్ధతుల్లో చిట్టడవులను పెంచుతున్నారు.

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం హైదరాబాదుకు అరుదైన గుర్తింపు తీసుకువచ్చింది. ఐరాసకు సంబంధించిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్‌కు అనుబంధంగా పనిచేసే అర్బన్ డే ఫౌండేషన్ సంస్థ- 2020 సంవత్సరానికిగాను హైదరాబాద్‌ను 'ట్రీ సిటీ ఆఫ్ ద వరల్డ్' (ప్రపంచ చెట్ల నగరం)గా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. దక్షిణాసియాలోనే ఈ ఘనత సాధించిన మొదటి నగరంగా హైదరాబాద్ నిలిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన కానుకగా రాష్ట్ర ప్రజలు కోటి వృక్షార్చన చేసిన మరుసటి రోజే ఈ ఘనత లభించింది. రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. అనేకమంది ప్రముఖులు మొక్కలు నాటి మిగతావారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

హరితహారం కార్యక్రమంతో రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతం చూసినా పచ్చదనమే కనువిందు చేస్తున్నది. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో హరితహారాన్ని భాగం చేస్తూ రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేలా చూస్తున్నారు. వాటిలో కనీసం 85 శాతం మొక్కలు తప్పనిసరిగా బతికేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. పల్లె పట్టణ ప్రకృతి వనాలతో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరుతూ స్వచ్ఛమైన వాయువులను పొందుతున్నారు. మొక్కలను ఎంతగా ప్రేమిస్తే అంతగా ఆయురారోగ్యాలు లభిస్తాయి. గ్లోబల్ వార్మింగ్ నుంచి మనలను మనం కాపాడుకోవాలన్నా, స్వచ్ఛమైన ప్రాణవాయువు తీసుకోవాలన్నా, సహజ వాతావరణంలో జీవించాలన్నా, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నా పెద్ద ఎత్తున మొక్కలు నాటవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అనుసరిస్తే మన దేశం హరిత దేశంగా విలసిల్లుతుంది. ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో తమవంతు బాధ్యత నెరవేర్చాలి.

## 25వ వార్డు సీతంపేటలో శ్రీశ్రీశ్రీ రుక్మిణీ శ్రీకృష్ణుల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న కె కె రాజు



సీతమ్మపేట : 25 వ వార్డు సీతమ్మ పేట గొల్లవీధిలో శ్రీ రాధా కృష్ణుల దేవాలయంలో రుక్మిణి శ్రీ కృష్ణుల కళ్యాణ మహోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుక్మిణి శ్రీ కృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 25వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవింద్, సంపంగి శ్రీను, సురేష్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్

*- రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు*



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు తెలిపారు.గురువారం విశాఖ నగర వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యా దీవెన పథకం ద్వారా రాష్ట్రంలోని లోని 28,135 మంది కొప్పుల వెలమ విద్యార్థులకు,రూ.19.77 కోట్లు విడుదల చేశారని తెలిపారు.ఇప్పటివరకు అన్నివర్గాలకు సమన్యాయం చేస్తూ విద్యకోసం ఎక్కవ నిధులు ఖర్చు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనన్నారు.56 బి సీ కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వెనుకబడిన వర్గాలకు గుర్తింపు తెచ్చిన ఘనత జగన్న దే నన్నారు.రాష్ట్రంలోని అన్ని బి సీ కులాల వారు ముఖ్యమంత్రిని దేముడిలో కొలుస్తున్నాయన్నారు. వెలమ విద్యార్థులకు ప్రాధాన్యం ఇచ్చి చదువు కు ప్రోత్సహిస్తున్నసీఎం జగన్ కు వెలమలందరి తరపునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశం లో జి.వి.ఎం.సి ఉప ఫ్లోర్ లీడర్ ఆళ్ళ శంకర్ రావు, జి.వి.ఎం.సి విప్ నరసింహ పాత్రుడు, ఉత్తరాంధ్ర వెలమ సంఘం కన్వీనర్ మెరపల సత్యనారాయణ పాల్గొన్నారు.

## కాంట్రాక్టు పద్దతిలో కోవిడ్ హాస్పిటల్లో పని చేసేందుకు హెల్త్ సిబ్బంది కావలెను

*- ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, కోవిడ్ ప్రత్యేక అధికారి డాక్టర్ పి.వి.సుధాకర్*

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిలో కోవిడ్ హాస్పిటల్లో పని చేసేందుకు జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు (జిడిఎంఓలు), స్టాఫ్ నర్సులు, డి.ఈ.ఓ.లు, ఎనస్థీషియన్లు, ఇతర టెక్నీషియన్లు అవసరమై యన్నదని ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, కోవిడ్ ప్రత్యేక అధికారి డాక్టర్ పి.వి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కోవిడ్ ఇన్స్టంట్ ఆర్డర్ 70 ప్రకారం చెల్లింపు చేయబడుతుంది. వీరు మూడు నెలలపాటు పని చేయవలసి ఉంటుందని, ఆసక్తిగలవారు వారి వారి అర్హతల, అనుభవం సర్టిఫికెట్లు తో ఈనెల 23వ తేదీ నుండి ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ కార్యాలయము నందు కార్యాలయ వేళలలో దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావలసినదిగా ఆయన డాక్టర్ సుధాకర్ కోరారు.

## రైలు ఢీకొని 40 గొర్రెలు మృతి

బొండపల్లి : రైలు ఢీకొని 40 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని అంబటివలస సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. అంబటివలస గ్రామానికి చెందిన నాసర అప్పల స్వామి, రాజాన అప్పన్న, సన్యాసి, రాజప్పన్న తమ గొర్రెలతో రైల్వే పట్టాల సమీపంలో మంద కాపు చేపట్టారు. వేకువజామున 2.30 గంటల సమయంలో కుక్కలు గొర్రెలపై దాడి చేయడంతో భయంతో రైలు పట్టాలపైకి పరుగులు తీశాయి.

గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో 40 గొర్రెలు అక్కడ కక్కడే మృతి చెందాయి.

పశువైద్యాధికారిణి లక్ష్మీప్రసన్న పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించారు.

## సమకాలీనం (సమయం)

### కర్తవ్య పాలన

కర్తవ్యోన్ముఖులను గావించునది
ఋణమార్గంలో నడిపిస్తూ
గమ్యానికి చేర్చునది
అరిషడ్వర్గాలను లోబరుచుకొని
కోరికల గుర్రాలకు పగ్గాలు వేసి
శాంతి, అహింస, కరుణ, ప్రేమ
దైవిక గుణాలను అలవర్చునది
భక్తి కరదీపిక భగవద్గీత
ఇష్టదేవతా సాక్షాత్కార మొనరించునది
భక్తి, జ్ఞాన,యోగ మార్గములలో
జీవితానికి దివ్యత్వం ఒసంగునది
స్వస్వరూప సాక్షాత్కారం ప్రసాదించునది
సకల మానవాళికి కర్తవ్య పాలన దిశగా
నడిపించు దివ్య, పవిత్ర గ్రంథం భగవద్గీత

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : చైత్ర; తిథి : ఏకాదశి సా.5.30; పుబ్బ రా.2.56; వ.ఉ.11.19ల 12.52

**శుక్రవారం 23-04-2021**

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహా యం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.


## శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్య వంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించి నయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# వి.యం.ఆర్.డి.ఎ లో గిరిజన గ్రామాలను చేర్చడం రాజ్యాంగ విరుద్ధం

## - ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న



విశాఖపట్నం : విశాఖ మెంట్రోరీజియన్ పరిధిలోకి (వి.యం. ఆర్.డి.ఏ) లో 9 మండలాల్లో నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను చేర్చడం రాజ్యాంగ విరుద్ధమని ఇది ప్రభుత్వ కేవలం గిరిజనులు భూములును కాజేయడం కోసమే ఈ జివోలును తీసుకు వచ్చిందని గిరిజనులు దీన్ని ఐక్యంగా అడ్డు కోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. గురువారం అయిన మీడియా సమావేశంలో మాట్లాడారు విశాఖ మెట్రో రీజియన్ (VMRDA )లోకి పరిధిలోకి 13 గ్రామీణ మండలాలును చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వ జివో లను విడుదల చేసిందని

విశాఖ మెట్రో రీజియన్ VMRDA లోకి నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను చేర్చడం అంటే రానున్న రోజుల్లో భూములు కాజేసి గిరిజనులు నోట్లో మట్టికోట్టడ మేనని తెలిపారు. ఒక ప్రక్కన నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను ఐదవషెడ్యూల్ చేర్పిస్తామని ప్రకటన చేస్తు సంవత్సరం క్రితం గిరిజన సలహా మండలి తీర్మానం చేసిందని మరో ప్రక్కన VMRDA లోచేర్చడం దుర్గమైనచర్య అని తెలిపారు భవిష్యత్తులో పేదలు సాగు చేస్తున్న భూములకూ పట్టాలు ఇవ్వడం కుదరదని పన్నులు బారం పేరుగుతుందని గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నష్టం కలగడం రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగిపోవడం వంటి అనేక సమస్యలు వస్తాయని తెలిపారు ఒక్కమాటలో చేప్పాల ఆంటే పట్టణ అభివృద్ధి తో.గ్రామీణ అభివృద్ధిని పోల్చడం జరంగుతుందని ఇది పేదలకు గిరిజనులు కు అత్యంత ప్రమాదాన్ని తెచ్చి పెడుతుందని వెంటనే ఈ జీవోలు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని రద్దుకు క్రుషి చేయాలని కోరారు.

జిల్లాలోని ,నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలన్నింటినీ ఐదవషెడ్యూల్ లో చేర్చాలని ఏళ్ల తరబడి గిరిజనులు ఆందోళన చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గిరిజన గ్రామాలును సైతం VMRDA చేర్చడాన్ని వ్యవసాయకార్మిసంఘం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసిన జివో లో పేర్కొన్న నాన్ షెడ్యూలు గిరిజన గ్రామాలను పూర్తిగా తోలగించాలని డిమాండ్ చేశారు.

విశాఖపట్నం జిల్లాలో తోమ్మిది మండలాల్లో 113 రెవెన్యూ గ్రామాలు 262 గిరిజన గ్రామాలు లక్షా 60 వేల మంది జనాభా గల ఆదివాసీ గిరిజనులు జీవనం సాగిస్తున్నారని వీరీ బ్రతుకులు ప్రశ్నర్ధకంగా మారుతాయని అన్నారు. ఇప్పటికే నాన్ షెడూల్డ్ ఏరియా లో గిరిజనులు భూములు అన్ని పట్టణ ప్రాంతాలకు చేందిన ధనవంతులు కాజేసారని ఇప్పుడు గిరిజనులు చేతుల్లో ఉన్నది కేవలం బంజరు భూములేనని వాటిని 99సంవత్సరాలు లీజులు పేరుతో లాక్కుంటున్నారని ఇప్పుడు %ఎవీ=ణూ% లో చేర్చిపూర్తిగా గిరిజనులు ను ప్రభుత్వం వెళ్ళగోట్టాలని చూస్తుందని దీన్ని గిరిజనులు తిరస్కారించాలని పిలుపునిచ్చారు. జిల్లా లోని

దేవరాపల్లి,చీడికాడ, వి మాడుగుల, రావికమతం,రోలుగుంట, గొలుగొండ, నాతవరం, కోటవురట్ల, మండలాల్లో 113 రెవిన్యూ గ్రామాల పరిధిలోని,నాన్ షెడ్యూల్ గ్రామాలన్నీ ఐదవషేడ్యూల్ ఏరియాలో చేర్చాలని గిరిజన శాఖ మంత్రి పుష్ప శ్రీవాణి అధ్యక్షతన రాష్ట్ర గిరిజన సలహా మండలి తీర్మానం చేశారని నేటికీ సంవత్సరం అవుతున్నా గిరిజన సలహా మండలి తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికి అమలు చేయలేదన్నారు.

నాన్ షెడ్యూల్ మండలాల్లో గిరిజనులుకు ఏజెన్సీలో వస్తున్న కనీస సౌకర్యాలు దక్కడం లేదన్నారు కానీషం ఐటిడిఎ నిధులు అయిన మైదాన ప్రాంత గిరిజనులు అబివృద్ధి కి ఇవ్వడం లేదని స్వతంత్రం వచ్చి 80 ఎళ్ళకు వస్తున్న నేటికి కూడా రోడ్డు, మంచినీరు,ఉపాధి ఉద్యోగాలు వంటి మౌలిక సదుపాయాలుకు నోచుకోలేని దస్థితి ఎర్పడిందని అన్నారు.ఇప్పటికే గిరిజనుల చేతిలో ఉన్న భూములన్నీ గిరిజనేతరుల పరం అయ్యాయని అన్నారు.

లిఅదే విధంగా కోయ్యూరు మండలం లో ఉండీ 5 వ షెడ్యూల్ ఉన్న రెవెన్యూ గ్రామాలును కూడా వి ఎం ఆర్ డి ఎ చేర్చడాన్ని తప్పు పట్టారు. సరుగుడు చమ్మచింత కురువాడ పాట్టినాగన్నదోరపాలేం గంగపాలెం కేవీ శరభవరం కృష్ణాపురం అగ్రహారం బురదపల్లిఅగ్రహారం ధర్మవరం అగ్రహారం రెవెన్యూ గ్రామాలు అప్పటిలోపరిపాలనా సౌలభ్యం కోసం నాతవరం మండలం లో చేర్చారని కానీ ఆగ్రామాలు ఇప్పటి కి ఐదవషేడ్యూల్ ఏరియా ఉన్నాయని వాటిని కూడా VMRD లో చేర్చడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదో షెడ్యూల్ పరిధిలోకి వచ్చె గ్రామాలకు ఎల్ టి ఆర్ కేసులు 1/70 చట్టం అమల్లో ఉన్నాయని ఈ ప్రాంతంలో భూములు అమ్మకాలు కొనుగోలు సదరుచట్టానకీలోబడి ఉంటాయని కాని రాష్ట్రప్రభుత్వం ఏజెన్సీ గ్రామాల్లో కూడా అభివృద్ధి పేరుమీద గిరిజన భూములను వి ఎం ఆర్ డి పరిధిలోకి తీసుకురావడం అంటే రియల్ ఎస్టేట్ పేరుమీద గిరిజన భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని అర్ధమౌతుంద అన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని వెంటనే నాన్ షేడూల్డ్ గిరిజన గ్రామాలకు మినహాయింపు ఇవ్వాలని లెదంటె ప్రజాఉద్యమాలు తప్పవని వెంకన్న హెచ్చరించారు.

# అడవివరం ఆరోగ్య కేంద్రం లో అర్హులందరికీ వ్యాక్సినేషన్

## రెండో డోసు ను పర్యవేక్షించిన జోన్ కమిషనర్, కార్పొరేటర్



సింహాచలం : అడవివరం ఆరోగ్య కేంద్రంలో కోవిషిల్డ్ రెండో డోసు వ్యాక్షినేషన్ ప్రక్రియను 8 వ జోన్ కమిషనర్ చక్రవర్తి, 98 వ వార్డు కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొదటి విడత కోవాక్సిజిన్ డోసు తీసుకున్న వారికి నగరంలోని స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియం లోను, కోవిషిల్డ్ రెండో డోసు ను జోన్8 పరిధిలో 5 పి హెచ్ సి ప్రాంతాల్లో సుమారు 20 వేల మందికి వేస్తున్నట్లు జడ్ సి చెప్పారు..అలాగే ఇది నిరంతరం కొనసాగుతుందని అన్నారు. అదివివరం ఆరోగ్య కేంద్రంలో వ్యాక్షీనేషన్ సరిగా జరగడం లేదని, వ్యాక్సిన్ సరిపోలేదు అని కార్పొరేటర్ తన దృష్టికి తేవడంతో పరిశీలించటం జరిగిందన్నారు.

కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం మాట్లాడుతూ స్థానికంగా వైద్య సిబ్బంది మధ్య సమన్వయ లోపం వలన, కరోనా టెస్టులు సరిగా చేయటం లేదని జడ్సి దృష్టికి తీసుకు వచ్చారు.అలాగే సింహాచలం లో అర్హులందరికీ టెస్ట్ లు,వ్యాక్షిమేషన్ సజ్జవుగా జరగాలని ఆయన వైద్యులకు సూచించారు.

# సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు శ్రీలక్ష్మి



అచ్యుతాపురం : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అనేక పథకాలను అందిస్తున్న ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు జరిగే విధంగా సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి అన్నారు. గురువారం మండల వనరుల కేంద్రం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు అధ్యక్షతన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటు ధర్నా నిర్వహిం చారు. అనంతరం తహశీల్దార్ రాంబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండ 01 /07 /2018 నుండి ఆర్థిక లబ్ధి చేకూరేలా పి ఆర్ సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు నిడదవోలు శ్రీనివాస్ రాజు, మండల నాయకులు గుత్తుల సూర్యప్రకాష్, సి.హెచ్.సత్య నారాయణ, ఎస్తేరురాణి, సుభాషిణిదేవి, సూర్యలక్ష్మి, సువర్ణలత, మధురవేణి, కృష్ణవేణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 70వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు



గాజువాక: విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 70వ రోజు రిలే నిరాహార దీక్షలను విశాఖ ఉక్కు పరిరక్షణా పోరాట కమిటీ కో కన్వీనర్ కె. సత్యనారాయణ సభ్యులు పి. శ్రీనివాస్ రాజు గురువారం ప్రారం భించారు. దీనిలో విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ నుంచి పలు విభాగాల నుంచి అధ్యక్ష కార్య దర్శులు, కార్యకర్తలు, అధి కారులు పాల్గొన్నారు.

వీరిని ఉద్దేశించి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు డి.ఆదినారాయణ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొండిగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలనుకున్న అందులో ఉత్పత్తయ్యే ఆక్సిజన్ తో ప్రజల ప్రాణాలను కాపాడు తుందని వారు వివరించారు. మహారాష్ట్ర పారిశ్రామిక ప్రాంతమైన ప్పటికీ ఒక్క ఆక్సిజన్ ప్లాంట్ కూడా లేకపోవడంతోనే మనం వారిని ఆదుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వారు తెలియజేశారు.

ప్రైవేటు రంగాలు కేవలం లాభాలనే పరిగణలోకి తీసుకొని తమ కార్యకలాపాలను కొనసాగి స్తారని వారు వివరించారు. కానీ ప్రభుత్వ రంగం తన లాభాలతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని నడుపు తారని వారు తెలియ జేశారు. అందుకే ప్రభుత్వ రంగంలు ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి జరిగి, ప్రజల కొనుగోలు శక్తి పెరిగిన ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు తెలియజేశారు.

విశాఖ ఉక్కు పరిరక్షణా పోరాట కమిటీ కన్వీనర్ అయోధ్య రామ్, కో కన్వీనర్ గంధం వెంకట్రావు, కె సత్యనారాయణ మాట్లాడుతూ మన ఈ పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు వచ్చిందని వారు అన్నారు. నేడు కోవిడ్ రోగులకు ఆక్సిజన్ అందించి మన అంకితభావాన్ని మరింతగా పెంచుకుందామని వారు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వ వైఖరిలో మార్పు కనిపించకపోతే మన పోరాటాలను ఉదృతం చేయడంలో భాగంగా కోటి సంతకాలను సేకరించి ప్రధానికి పంపుతామని వారు తెలిపారు.

స్థానిక నాయకులు హర్షవర్ధన్ పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సభ్యులు బొడ్డు పైడిరాజు, విభాగాల పోరాట కమిటీ నాయకులు గంగాధర్, నీలకంఠం, డి పాండే, సూరిబాబు, రెడ్డి, శ్రీనివాసు, సత్యనారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న అన్న ప్రసాదానికి

# రూ.50 వేలు విరాళం



సింహాచలం : సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి అన్నప్రసదానికి సింహాచల ప్రాంతం సంతోష్ మాత వీధి విశాఖపట్నం చెందిన.....

ఊరుకుటి మురళి కృష్ణ వారి తండ్రి జ్ఞాపకార్థం లేట్ అప్పారావు పేరున మహాలయ అమావాస్య రోజున అన్నదానం జరిపించాలని 50 వేల రూపాయల విరాళం అందజేయగా అది కారులు వీరికి స్వామివారి దర్శనం కల్పించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కరోనా సెకండ్ వేవ్ విలయతాండవం చేస్తున్న సమయంలో

## మాకు ఈ పండగలు వద్దంటూ ఏజెన్సీ ప్రాంతం వాసులు పండగ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కి వేడుకోలు....



పాడేరు : విషయం :విశాఖ ఏజెన్సీ ప్రాంతంలో కరోనా నియంత్రణ కొరకు. అయ్యా.. ప్రస్తుతం భారతదేశం మొత్తంలో కరోనా సెకండ్ వేవ్ విజృంభించి విలయ తాండ వం చేస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ లో, విశాఖపట్నంలో కోవిడ్ కేసులు విపరీతంగా పెరిగాయి మా ప్రాంతంలో కరోనా కేసులు నమోదు అవు తున్నాయి భయాందోళనలో బ్రతుకును వెళ్ల దీస్తున్నాము. పాఠశాలల్లో విద్యార్థులకు కరోనా తాకింది. పాఠశాలలకు ప్రభుత్వం వారు సెలవులు ప్రకటించడంతో ఊపిరి పీల్చుకున్నాము. ప్రతి ఒక్కరూ మాస్క్ ను ధరించి సామాజిక దూరం పాటిం చాలని ఆరోగ్య శాఖ వారు చెబుతున్నారు మా ప్రాంత ప్రజలు ఎక్కువ గా నిరక్ష రాస్యులు కావడంతో అవి అంతంత మాత్రంగానే పాటిస్తు న్నారు. ఈ తరు ణంలో గిరి జనుల ఆరాధ్య దైవం పాడేరు మోదకొండమ్మ తల్లి, చింతపల్లి ముత్యాలమ్మ తల్లి జాతరలు భారియెత్తున జరుపుటకు మా ప్రజా ప్రతి నిధులు, ఎంపీ. ఎమ్మెల్యేలు. ఉన్నతా ధికారులు, ఉత్సవ కమిటీలు నిర్వహించ తల పెట్టారు. ఈ రెండు పండుగలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. కిక్కిరిసిన జనంతో రద్దీగా వినోద కార్యక్రమాలు, బాణా సంచా, సర్కస్, జాయింట్ వీల్, వంటివి జాతరలో విరివిగా ఉంటాయి. వచ్చిన భక్తులు సామాజిక దూరం పాటించడం, మాస్క్ లను ధరించ డం సాధ్యం కాదు. ఊరి మొత్తం హైపోక్లోరైడ్ ద్రావణం పిచికారి చేయడం సాధ్యం కాదు. జాతరలో కరోనా అనే అంటు వ్యాధి మాకు అంటు కుంటే ఒక్క రోజు వ్యవధిలోనే వేలల్లో కేసులు నమోదు అయి మరణ మృదంగం మోగడం మొదలవుతుంది. కరోనా సోకిన వారికి గిరిజన ప్రాంతం ఆసుపత్రులలో వైద్య సిబ్బంది మరియు సరైన వైద్య సౌకర్యాలు లేక విశాఖ కె.జి.హెచ్ కు మరియు విమ్స్ ఆసుపత్రికి తరలిస్తున్నారు అక్కడ కన్నవారు చూడలేక ఎక్కడ ఉన్నారో ఎలా ఉన్నారో తెలియక ఆ కుటుంబాలు నరకం చూస్తున్నాయి. మా ఆరాధ్య దైవాలు మోద కొండమ్మ తల్లి, ముత్యాల మ్మతల్లు చల్లని దీవెనలు తొ ప్రశాంతంగా ఉన్నా మా ప్రాంతం మా ఉత్సవ కమి టీలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల అనాలో చితమైన నిర్ణయాలతొ జాతరలు జరిపితే గిరిజన ప్రాంతం కరోన బారినపడి సవాల దిబ్బగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి గిరిజన ఉద్యోగ సంఘాలు. ప్రతి పార్టీ రాజకీయ నాయ కులు, ఇతర ఇతర సంఘాలు ఏజెన్సీలో నివసిస్తున్న ప్రజలం దరూ ఈ పండగను ఆపవల సిందిగా జిల్లా కలెక్టర్ గారికి కోరడమైనది.దయచేసి కరోనా అనే అంటు వ్యాధి పొంచి ఉన్న పెను ముప్పు కారణంగా మా ప్రాంతంలో జరిగే జాతరకులకు గిరిజన ప్రజా రోగ్య దృష్ట్యా అనుమతు లును వెంటనే రద్దు చేసి మన్య ప్రాంత ప్రజలకు కరోనా అంటు వ్యాధి ప్రబల కుండా చూడాలని కోరుతున్నాము.

# రేషన్ పూర్తి స్థాయిలో అందించాలని

## ఐటిడిఏ పిఓ ను కోరిన

## దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి...



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో గల తలింబ, పెదాపేట గ్రామలతో పాటు మండలం లో అనేక గ్రామాలలో జి. సి. సి నుండి గ్రామలకి రేషన్ వెళ్లలేదని మ్యాపింగి జరుగుతుందన్న కారణం పేరుతో 10 శాతం జరగలేదని ఐటిడిఎ పిఓ కి దారెల సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి విజ్ఞప్తి చేయగా త్వరగా బియ్యం పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటానని ఐటిడిఎ పిఓ హామీ ఇచ్చారనీ ఇది తాలింబ, పెద్ద పేట, దారెల గ్రామ ప్రజలు గమనించాలని దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, విజ్ఞప్తి చేశారు.

# వైభవంగా రాములోరి కల్యాణం



తూర్పుయడవల్లి : శ్రీరామనవమి సందర్భంగా ద్వారకాతిరుమల చినవెంకన్న ఉపాలయమైన తూర్పు యడవల్లి సీతారామ చంద్రస్వామి ఆల యంలో స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించు కున్నారు. ఆలయ పండితులు శేషాచార్యులు స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన కల్యాణ మండ పం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం సమ యంలో గరుడ వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగించారు.

# ప్రైవేటీకరణ ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి శాస్త్రి తప్పదు



విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణను వెంటనే అపకపోతే మోదీ ప్రభుత్వానికి శాస్త్రి తప్పదని ఎఐటియుస్ జిల్లా అధ్యక్షులు పదాల రమణ హెచ్చరించారు. విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణకమిటీ ఆధ్వర్యంలో జివియంసి గాంధీ విగ్రహంవద్ద నేడు 21వ రోజు దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ దీక్షల్లో సిఎస్టి యుఐ యూనియన్కు చెందిన మత్స్యకార్మికులు, ఇంటిపనివారు, స్టీలైంట్, పోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సిఎఫ్ఎయుఐ స్టీల్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ గత 3నెలలు గా విశాఖలోను, రాష్ట్రవ్యాప్తంగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం జరుగుతున్నా మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణను వీడకపోవడం దుర్మార్గమన్నారు. ప్రజల సంపద అయిన ప్రభుత్వరంగ సంస్థలను మోడీ మిత్రులైన కార్పొరేట్లకు కట్టబెట్టేచర్యలు విడనాడకపోతే మోడీ ప్రభుత్వానికి శాస్త్రి తప్పదని హెచ్చరించారు. ఈ నెల 2 నుండి నిర్వహిస్తున్న రిలేనిరాహార దీక్ష శిబిరంలో అనేక తరగతులకు సంబంధించిన ప్రజలు పాల్గొంటు . ఉద్యమం రోజురోజుకు ఉదృతం అవుతున్నదన్నారు. స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. సభ అధ్యక్షులు దాసరి సురేష్, పరిరక్షణ కమిటీ ఛైర్మన్ ఎం. జగ్గునాయుడు మాట్లాడుతూ కోవిడ్ విస్తరిస్తున్న సమయంలో కూడా ఉద్యోగులు, కార్మికులు, మహిళలు నిరాహార దీక్షల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మోడీ ప్రభుత్వం వెనక్కితీసుకునేవరకు ఇదే స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. త్యాగాలతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ను చంపేయాలని మోడీ ప్రభుత్వం పూనుకుంటే దేశంలోని కోవిడ్ భాదితులకు ప్రాణవాయువు ఆక్సిజన్ సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ప్రాణదాత విశాఖ స్టీల్ ప్లాంట్ అని కొనియాడారు.

స్టీల్ ప్లాంటు కబలించేవారిని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మి, వెంకటలక్ష్మి దివ్య, సిఐటియు నాయకులు దౌలపిల్లి అప్పలరాజు, ఐద్వా నగర కార్యదర్శి జి. ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమావేశాన్ని జయప్రదం చేయండి

## పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు



పరవాడ : నేడు మండల కేంద్రమైన పరవాడ గ్రామ సచివాలయంలో నిర్వహించే అత్యవసర సమావేశాన్ని జయప్రదం చేయాలనీ పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు కోరారు. గురువారము అయన స్దానిక విలేఖర్లుతో మాట్లడుతూ పరవాడలో కరోనా మహమ్మారి రోజురోజుకి విస్తరిస్తుంది అని అన్నారు. ఇప్పటికే సుమారు 46కరోనా పాజిటివ్ కేసులు ఉండుగా ఇద్దరు మృతి చెందారు అనితెలిపారు.దీని దృష్టిలో ఉంచుకోని నేడు ఉదయం 9గంటలకు పరవాడ గ్రామసచివాలయం లో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసామన్నారు.ఈ సమావేశంలో పరవాడ లో కరోనా మహమ్మారి వేగంగా విస్తరిస్తున్నందున దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడానికి కార్యవర్గ సభ్యులు మరియు ముఖ్య నాయకులు, వర్తకసంఘ సభ్యులు అందరూ విధిజా హాజరు కావాలని కోరారు.ఈ సమావేశానికి పోలీసు సి.ఐ ఉమామహేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి అచ్చుతరావు హాజరుఅవుతారు అని ఈ అత్యవసర సమావేశములో పైన తెలిపిన ప్రతి ఒక్కరూ విధిగా హజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు కోరారు.

# డిప్యూటీ సీఎం ధర్మాన క్యాంపు కార్యాలయానికి సెలవు

శ్రీకాకుళం : కరోనా సెకండ్ వేవ్ తీవ్రంగా ఉన్నందున పోలాకి మండలం మబగాంలో డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ క్యాంపు కార్యాలయానికి వారం రోజులు సెలవు ప్రకటించినట్టు కార్యాలయ వర్గాలు తెలిపాయి. డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, ఆయన తనయుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్యలు అందుబాటులో ఉండడం లేదని సందర్శకులు ఎవైనా అత్యవసరమైన పని ఉంటే వ్యక్తిగత కార్యదర్శులు గొండు మురళి (9490104334), రామ్మోహనరావు (9948312896), లక్ష్మణరావు (9133883733)లను ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరాయి. అత్యవసర పనుల నిమిత్తం వచ్చేవారు నరసన్నపేటలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12 గంటల మధ్య వీరిని సంప్రదించవచ్చని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరాయి. సందర్శకులు కోవిడ్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించి తీరాలని స్పష్టం చేశాయి.

# జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ రద్దై ఏడాదైనా పునరుద్ధరణ చేయకపోవడం దారుణం

**గిరిజన ఎమ్మెల్యేల అసమర్థత వల్లే రిజర్వేషన్ పునరుద్ధరణ లో పాలకులు నిర్లక్ష్యం**
**అసెంబ్లీలో తీర్మానం చేయాలి**
**కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయాలి. బ్లాక్ డే నిరసన లో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పి.అప్పలనర్స....**




పాడేరు : జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ రద్దై ఏడాదైనా గిరిజన ఎమ్మెల్యేల అసమర్థత వల్ల ప్రభుత్వాలు పునరుద్ధరణ చేయలేదని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స ఆరోపించారు. జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ ను సుప్రీం కోర్టు రద్దు చేసి నేటికీ ఏడాదినైన సందర్భంగా పాడేరు ఐ. టి.డి.ఏ వద్ద బ్లాక్ డే పాటిస్తూ నిరసన వ్యక్తం చేసాము.గిరిజన సంఘం కార్యాలయం నుండి ఐ. టి.డి.ఏ వరకు నిరసన ప్రదర్శనలు అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ నూరుశాతం టీచర్ పోస్టులు స్థానిక గిరిజనులకు రిజర్వేషన్ ద్వారా కల్పిస్తున్న జిఓ నెంబర్ 3 ను సుప్రీం కోర్టు రద్దు చేసి నేటికి ఏదైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పునరుద్ధరణ చేయకపోవడం ఆదివాసీల పట్ల నిర్లక్ష్యం మరోసారి బుజువయ్యిందని అన్నారు.ఇప్పటికే గిరిజన ప్రాంతా పాఠశాల లో టీచర్ కొరత వేధిస్తోందని,గత కొన్ని సంవత్సరాలుగా స్పెషల్ డి.ఏ.సి నోటిఫికేషన్ జారీ చేయడం లేదని,వేల మంది గిరిజన నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. గిరిజనుల పోరాట ఫలితంగా గిరిజన సలహా మండలి లో తీర్మానం చేసినా గిరిజన ఎమ్మెల్యేల నిర్లక్ష్యం, అసమర్ధత వల్ల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టి.ఏ.సి తీర్మానాన్ని అమలు చేసి ఆర్డినెన్స్ జారీ చేయడం లేదా సుప్రీం కోర్టులో విచారణ కూడ సుప్రీం కోర్టు నిర్వహించడం లేదు.ఎన్నికల వేళ తన రాజకీయ ప్రయోజనాలను కాపాడేందుకు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్ పై దాఖలు చేయలేదని అన్నారు.రిజర్వేషన్ పునరుద్ధరణ ఉత్తర్వులను జారీ చేయకపోతే ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు వినోద్, మోహన్, గజ్జెలు చిన్న రాజు, ఎస్.ఎఫ్.ఐ నాయకులు చలపతి, వరహాల బాబు,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎం.ఎస్ (సోషల్ డిస్టెన్స్, మాస్క్, శానిటైజర్) మర్చిపోవద్దు



## - డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

అమరావతి : జిల్లాలో రోజురోజుకు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కోవిడ్ కి అడ్డుకట్ట వేయాలంటే సోషల్ డిస్టెన్స్, మాస్క్, శానిటైజర్ని (ఎస్.ఎం.ఎస్) ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించి తీరాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. కోవిడ్ వ్యాప్తిని అడ్డుకుని కరోనా వైరస్ బారీన పడకుండా ఉండాలంటే ఎవరికి వారే వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్వీయ నియంత్రణ మాత్రమే కరోనాకు మందు అనే విషయాన్ని కచ్చితంగా గుర్తించుకోవాలని చెప్పారు. పెద్ద ఎత్తున జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని అంతా వినియోగిం చుకోవాలని కృష్ణదాస్ సూచించారు.

# మాస్క్ ధరించకపోతే కరోనా వ్యాధి నుండి ముప్ప తప్పదు



## - విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్

విజయనగరం : కోవిడ్ వ్యాధి వ్యాప్తి నియంత్రణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని, కోవిడ్ నిబంధనలైన వ్యక్తుల మధ్య భౌతిక దూరం పాటించడం, సానిటైజరు లేదా సబ్బును ఉపయోగించి తరుచూ చేతులను శుభ్రం చేసుకోవడం, నోరు, ముక్కు కప్పి ఉండే విధంగా మాస్క్ను ధరించడం చేయాలని ప్రజలకు జిల్లా ఎస్పీ బి.రాజకుమారి గురువారం పిలుపునిచ్చారు. రోజు రోజుకు కరోనా కేసులు, మృతులు సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, కరోనా నియంత్రణకు సహకరిం చాలన్నారు. 2వ వేవ్ కరోనా ప్రభావంత చాలా తీవ్రంగా ఉందని, ప్రజలంతా అప్రమత్తతతో వ్యవహరించి, కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించడంలోఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి వుందని నిజాన్ని విస్మరించరాదన్నారు. 2వ వేవ్ కోవిడ్ 19 వైరస్ చాలా ప్రమాదకరంగా మారిందని, వ్యాధి లక్షణాలు ఒక్కొక్కసారి కనిపించకుండానే మనుష్యులను ప్రమాదకర పరిస్థితుల్లోకి తీసుకుపోతున్నదన్నారు. వ్యాధిని గుర్తించేలోగనే వ్యాది తీవ్రస్థాయికి వెళ్ళిపోతుందన్నారు. కావున,అనుమానం ఉన్న ప్రతీ ఒక్కరూ త్వరితగతిన కోవిడ్ పరీక్ష చేసుకోవడం, వ్యాధిని గుర్తించడం, చికిత్స పొందడం చాలా అవసరమన్నారు. కోవిడ్ పరీక్ష వచ్చే వరకు హెూం ఐసోలేషనులో ఉండడం శ్రేయస్కరమన్నారు. హెూం ఐసోలేషను

ఉండడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాది ఇతర కుటుంబ సభ్యులకు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కోవిడ్ సోకిన వ్యక్తులుఅనవసరంగా ఆందోళన చెందవద్దని, మానసికంగా ధృడంగా ఉండడంతోపాటు, చికిత్స పొందితే ప్రాణాపాయ స్థితి నుండిబయటపడతామన్నారు. అవకాశం ఉన్న ప్రతీ ఒక్కరూ కోవిడ్ వ్యాధి నిరోధక వాక్సిన్ వేయించుకోవాలన్నారు. ప్రజలను నిరంతరం అప్రమత్తం చేసేందుకు రాష్ట్ర డిజిపి శ్రీ గౌతం సవాంగ్, విశాఖపట్నం రేంజ్ డిఐజి శ్రీ ఎల్.కే.వి.రంగారావు ఆదేశాలతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది చర్యలు చేపడుతున్నారన్నారు. అయినప్పటికీ, మాస్క్ ధరించడంలో ప్రజలు, యువత నిర్లక్ష్యం వీడడం లేదన్నారు. కరోనా ప్రబలే విపత్కర సమయంలో మాస్క్ ధరించకుండా తిరుగుతున్న వారిపై ఇప్పటి వరకు 1,07,223 కేసులు నమోదు చేసి, వారిపైరూ. 84లక్షల 98వేల 705ల జరిమానాలుగా విధించామని జిల్లా ఎస్పీ బి.రాజకుమారి తెలిపారు. మాస్కు ధరించకపోతే మరింత కఠినంగా వ్యవహరించక తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కరోనా టెస్టులను విస్తృతంగా నిర్వహించాలి

## ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్య సిబ్బంది, ఆక్సిజన్ కొరత లేకుండా చూడాలి : సీపీఎం

విశాఖపట్నం : కరోనా మహమ్మారి సెకెండ్ వేవ్ పంజా విసురుతోంది. రోజుకు రోజుకు రికార్డ్ స్థాయి కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. కరోనా సెకెండ్ వేవ్లో మన రాష్ట్రంలో రోజుకు 10వేల కేసులు, విశాఖ జిల్లాలో రోజుకు 800 లకు పైగా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్య సిబ్బంది కొరతతో కరోనా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరోనా రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసి రాష్ట్ర ప్రభుత్వాలపై భారాన్ని మోపింది. వ్యాక్సిన్ను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే కొనుక్కోవాలనేది దుర్మార్గమైన చర్య. ఏ వ్యాక్సిన్నైనా కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా దేశ ప్రజలందకీ అందించేది కాని మోడీ ప్రభుత్వం దానికి తిలోదకాలు ఇచ్చి పెట్టుబడి దారుల లాభాల కోసం పరితపిస్తుందని ఈ ఉదాతంతమే తెలియజేస్తుంది. రాష్ట్రంలో తాజా పరిస్థితులు చూస్తుంటే పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పుతున్నాయి. రోజురోజుకు కరోనా తన విశ్వరూపాన్ని చూపుతోంది. ఈ సమయంలో ప్రభుత్వ, జిల్లా అధికార యంత్రాంగం తక్షణం చర్యలు తీసుకోకపోతే ఏపీ మరో మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మాదిరి అవుతుందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. దొరికిందే అదునుగా ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు అధిక ఫీజులు గుంజుతున్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జివో.నెం. 77, 78కి అగుణంగా ధరల పట్టికను ఆసుపత్రుల ఆవరణలో వుంచాలి. కోవిడ్-19 సెకెండ్ వేవ్ తీవ్రతరం అవుతుండడంతో దీనిని అదునుగా తీసుకొని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు తమ చేతి వాటాన్ని చూపుతున్నాయి. విశాఖలో ఉన్న ఓమ్నీ ఆర్కె ఆసుపత్రి యాజమాన్యం కోవిడ్ పేషెంట్లకు అందించాల్సిన రెమిడెసివిర్ వ్యాక్సిన్ ఇంజెక్షన్లను ఆసుపత్రిలో ఉన్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది సహకారంతో బయట వ్యక్తులకు అమ్ము తుండగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

# తూనికలు, కొలతల శాఖ తనిఖీలతో నిత్యావసర ధరల అదుపు

**- గత ఆర్థిక సంవత్సరంలో రూ.30.56 కోట్ల స్టాంపింగ్, కాంపౌండింగ్ ఫీజుల వసూళ్ళు - *అధిక ధరలు, ఇతర ఉల్లంఘనలపై 19 వేల 493 కేసుల నమోదు* - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



గుడివాడ : తూనికలు, కొలతల శాఖ ఐజీపీ, కంట్రోలర్ డాక్టర్ కాంతారావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుపుతున్న తనిఖీలతో రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయగలిగామని, గత ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుండి 2021 మార్చి 31 వ తేదీ వరకు రాష్ట్రంలో రూ.20 కోట్ల 58 లక్షల 48 వేల 256 ల స్టాంపింగ్ ఫీజులను, రూ. 9 కోట్ల 97 లక్షల 59 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) చెప్పారు. ఈ మేరకు గురువారం మంత్రి కొడాలి నాని ఆయా వివరాలను మీడియాకు తెలియజేశారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు 2020 మార్చి 22 వ తేదీన లాక్ డౌన్ విధించాయన్నారు. ఈ అత్యవసర పరిస్థితులను వ్యాపారులు ఆసరాగా చేసుకుని నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయించకుండా తూనికలు, కొలతల శాఖ అధికారులు రోజువారీ తనిఖీలు జరపాలని ఆదేశాలిచ్చామన్నారు. లాక్డౌన్ విధించిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా అధిక ధరలకు వస్తువులను విక్రయించే దుకాణాలను తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నామన్నారు. లాభార్జనే ధ్యేయంగా కాకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు, ప్రభుత్వానికి సహకరించాలని వ్యాపారులకు సూచించామన్నారు. దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్ ను పూర్తిస్థాయిలో అరికట్టగలిగామని, నిత్యావసర ధరలు పెరగకుండా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. అలాగే ఎంఆర్పీ ధరలకు మించి ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడుతున్న దుకాణాలను తనిఖీ చేసి 19 వేల 493 కేసులు నమోదు చేశామని చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో రూ. 79 లక్షల 27 వేల 745 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 50 లక్షల 18 వేల 600 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,652 కేసులు నమోదు చేశామన్నారు. విజయనగరం జిల్లాలో రూ. 73 లక్షల 12 వేల 875 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 36 లక్షల 97 వేల 900 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,421 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం జిల్లాలో రూ.2 కోట్ల 98 లక్షల 49 వేల 172 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.ఒక కోటి 23 లక్షల 68 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,805 కేసులను నమోదు చేశామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రూ.2 కోట్ల 40 లక్షల 72 వేల 324 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 96 లక్షల 34 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,698 కేసులు పెట్టడం జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో రూ. ఒక కోటి 54 లక్షల 95 వేల 555 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 72 లక్షల 12 వేల 500 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న , ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,240 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. కృష్ణాజిల్లాలో రూ. 2 కోట్ల 56 లక్షల 96 వేల 902 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. ఒక కోటి 29 లక్షల 74 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,555 కేసులు పెట్టామన్నారు. గుంటూరు జిల్లాలో రూ. ఒక కోటి 93 లక్షల 18 వేల 158 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. ఒక కోటి 11 లక్షల 29 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 2,060 కేసులు నమోదు చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో రూ. ఒక కోటి 22 లక్షల 59 వేల 055 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 81 లక్షల 73 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,184 కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో రూ. ఒక కోటి 11 లక్షల 82 వేల 820 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 63 లక్షల 21 వేల 200 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,035 కేసులు పెట్టామని తెలిపారు. చిత్తూరు జిల్లాలో రూ. ఒక కోటి 79 లక్షల 65 వేల 186 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 57 లక్షల 67 వేల 600 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 937 కేసులను నమోదు చేశామని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లాలో రూ. 99 లక్షల 76 వేల 875 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.48 లక్షల 73 వేల 000 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 960 కేసులను నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతపురం జిల్లాలో రూ.ఒక కోటి 22 లక్షల 53 వేల 460 ల స్టాంపింగ్ ఫీజులు, రూ.72 లక్షల 52 వేల 100 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 859 కేసులను నమోదు చేశామన్నారు. కర్నూలు జిల్లాలో రూ. ఒక కోటి 25 లక్షల 38 వేల 129 ల స్టాంపింగ్ ఫీజులు, రూ. 58 లక్షల 38 వేల 100 ల కాంపౌండింగ్ ఫీజులను వసూలు చేశామని, అలాగే ఎంఆర్పీ ధరలకు మించి అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్న, ఇతర ఉల్లంఘనలకు పాల్పడిన షాపులను తనిఖీ చేసి 1,087 కేసులను నమోదు చేశామని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# కోవిడ్ రోగులకు వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

## ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక





విశాఖపట్నం : కోవిడ్ రోగులకు వైద్య సేవలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తే , ఆయా ప్రైవేట్ ఆసుపత్రులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోక తప్పదని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. గురువారం నాడు ఆయన స్థానిక జిల్లా పరిషత్ సమావేశమందిరంలో జిల్లాలో కోవిడ్ చికిత్సకు ఎంపానల్ అయిన ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు, ఆ ఆసుపత్రుల నోడల్ అధికారులుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ చికిత్స అందించడానికి ముందుకు వచ్చిన 40 ప్రైవేట్ ఆసుపత్రులను కేటగిరి ఎ, కేటగిరి బి లుగా ప్రకటిస్తూ ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసామని తెలిపారు. కోవిడ్ మహమ్మారి సెకెండ్ వేవ్ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా గత సంవత్సర కాలంగా పొందిన అనుభవంతో మరింత సమర్ధవంతంగా రోగులకు సేవలు అందించాలని కోరారు. ప్రతి పేదవాడికి కోవిడ్ వైద్య సేవలు ఉచితంగా అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులలో బెడ్లు ఖాళీగా ఉన్నా రోగులకు అడ్మిషన్ ఇవ్వడం లేదని, సరైన చికిత్స అందించడం లేదని , అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారని తెలిపారు. అవసరమైతే అలాంటి ఆసుపత్రులను మూసివేయించడానికి కూడా వెనుకాడ వద్దని ముఖ్యమంత్రి ఆదేశించారని వివరించారు. బెడ్లు ఖాళీగా ఉన్నా రోగికి అడ్మిషన్ నిరాకరిస్తే సహించేది లేదని తెలిపారు. హెల్త్ కేర్ వర్కర్ల ఆరోగ్యం పట్ల శ్రద్ధతో, వారికి ప్రాధాన్యత ఇచ్చి తొలుతగా వ్యాక్సిన్ వేయడమైనదని, కాబట్టి హెల్త్ కేర్ వర్కర్లు ఆత్మ విశ్వాసంతో, సేవా దృక్పథంతో, వృత్తి పరమైన నిబద్ధతతో పని చేయాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని ఆసుపత్రులు రోగి ఆరోగ్య పరిస్థితి క్షీణించగానే విమ్స్ కు తరలిస్తున్నారని, ఇప్పటి నుంచి అలా రెఫర్ చేసిన ప్రతి కేసును సమంజసమైన కారణాలతో చేసారా లేదా అనేది దర్యాప్తు చేసి విశ్లేషిస్తారని తెలిపారు. కొన్ని ఆసుపత్రులు రోగిని అధిక మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయమని అడుగుతున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోగి నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వైద్యం చేయాలని తెలిపారు. ఆయా చికిత్సలకు గతంలో నిర్ణయించిన రేట్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కోవిడ్ లక్షణాలతో శ్వాసకోశ అస్వస్థతతో ఆసుపత్రికి వచ్చిన రోగిని తక్షణమే అడ్మిట్ చేసుకొని వైద్యం ప్రారంభించాలని ఆదేశించారు.

నిర్లక్ష్య పూరితంగా వ్యవహరిస్తే వైద్యులపై చర్యలు తప్పవని తెలిపారు. ప్రతి ఆసుపత్రి ఎంట్రన్స్ లో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి, 24గంటలు తగిన సమాచారాన్ని అందించాలని అన్నారు. రోగుల బంధువులకు రోగి ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటి కప్పుడు సరియైన సమాచారం అందించాలని కోరారు. బెడ్ల ఖాళీలపై, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆసుపత్రులు తప్పుడు సమాచారం ఇవ్వడం నేరమని, కాబట్టి పార దర్శకంగా, భాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు.వార్డులలో సిసి కెమెరాలు తప్పని సరిగా ఉండాలని, ఆ సి సి కెమెరాల ఫుటేజిని నిరంతరం జిల్లా కలెక్టరేట్, రాష్ట్ర కంట్రోల్ సెంటర్ లలో పర్యవేక్షిస్తుం టారని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ ఆడిట్ ను చేయించుకొని, ఎన్ ఓసి ని కలిగి ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్లు పి.అరుణ్ బాబు, ఆర్. గోవింద రావు, జీవీఎంసీ కమీషనర్ డా.జి.సృజన, డిఎంహెచ్ఓ డా.సూర్యనారాయణ, ఎఎంసి ప్రిన్సిపల్ డా.పి.వి.సుధాకర్, జడ్పీ సీఈవో నాగార్జున సాగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# కరోనా విధులపై దృష్టి సారించండి

### - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- నగరంలో కరోనా వైరస్ రెండవ దశ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జివిఎంసి అధికారులు తగు దృష్టి సారించి విధులు నిర్వర్తించాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ప్రధాన విభాగాదిపతులకు, జోనల్ కమిషనర్లకు వేబినార్ విధానం ద్వారా సమావేశంలో తెలియపరిచారు. ముఖ్యంగా ప్రధాన కార్యాలయం విభాగాలలోను, జోనల్ కార్యాలయాలలోను, కరోనా తీవ్రత దృష్ట్యా ప్రజలను లోనికి అనుమతించరాదని, విన్నపములను డ్రాప్ బాక్స్ ద్వారా మాత్రమే స్వీకరించాలని తెలియపరిచారు.

వాటికి సంబంధించిన వివరాలను నోటీసు బోర్డు ద్వారా ప్రజలకు తెలియపరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేస్తున్న నిబంధనల మేరకు కోవిడ్ పరీక్షలు చేయించడం, ప్రైమరీ, సెకండ్రీ కాంటాక్టు వివరాలను ఎప్పటికప్పుడు వెబ్ సైట్ లో పొందుపరచడం చేయాలని ముఖ్యంగా 104 ద్వారా వచ్చే కోవిడ్ ఫిర్యాదులను త్వరితగతంగా పరిష్కరించడం గూర్చి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేసుల తీవ్రత దృష్ట్యా జివిఎంసి అధికారులు గాని, సిబ్బంది గాని క్షేత్ర స్థాయిలో పర్యటించేటప్పుడు రక్షణ కలిగిన మాస్కులు ధరించి విధులు నిర్వర్తించాలన్నారు. విధిగా ప్రతీ రోజూ కార్యాలయాలను శానిటైజ్ చేసి శుభ్రపరచాలన్నారు. జోనల్ స్థాయి కోవిడ్ వివరాలను ప్రజలకు తెలియపరిచే నిమిత్తం ప్రత్యేకంగా సెల్ ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రజలు కోవిడ్ పై సమస్యలు తెలియపరచుకోదలచినచో టోల్ ఫ్రీ నంబరు-1800 425 00009 లేదా 96669 09192 కు వాట్సాప్ మెస్సేజ్ ద్వారా ఫిర్యాదు చేసి వివరాలు పొందవచ్చునని పత్రికా ప్రకటన ద్వారా కమిషనర్ ప్రజలకు తెలియపరిచారు.

జివిఎంసి పరిధిలో కోవిడ్ విధులు నిర్వహించే నిమిత్తం వివిధ శాఖల అధికారులుకు నోడల్ అధికారులుగా బాధ్యతలు అప్పజెప్పామని, వాటిని తు. చ. తప్పకుండా నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో వార్డు ఎమినిటీస్ కార్యదర్శులు మైక్రో కంటైన్మెంటు విధులు నిర్వహించాలని, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, మహిళా పోలీసులు, పోలీసు వారి సహకారంతో కోవిడ్ విధులు నిర్వహించాలని తెలిపారు.

చివరగా జోనల్ కమిషనర్లు ఆయా జోన్ లలో చేపడుతున్న కోవిడ్ విధుల వివరాలను కమిషనర్ తెలియపరిచారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు, ప్రధాన ఇంజినీరు, వివిధ శాఖల విభాగాధిపతులు, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తీవ్రంగా కోవిడ్



గుంటూరు: ఆంధ్రప్రదేశ్‌లో కొవిడ్ తీవ్రంగా ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసులు తగ్గినప్పుడు కరోనా కేర్ సెంటర్లను మూసివేశామని.. ఇప్పుడు మళ్లీ వాటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 21వేల మంది వైద్య సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని.. ఆస్పత్రులు, ఔషధాలు, పడకలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో 36 వేలు, ప్రైవేటు ఆస్పత్రుల్లో 8 వేలు రెమ్‌డెసివిర్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మరో నాలుగు లక్షల ఇంజెక్షన్లను సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 320 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ అందుబాటులో ఉందని.. చెన్నై, బళ్లారి నుంచి మరో 200 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ వస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో ఆక్సిజన్, రెమ్‌డెసివివర్ అవసరం అంతగా లేదన్నారు. కొవిడ్ వ్యాప్తి నేపథ్యంలో 19వేల పడకలు సిద్ధం చేస్తే 11 వేల పడకలు నిండినట్లు చెప్పారు. మాస్కు ధరించకపోతే రూ.1000 జరిమానా వేస్తున్నట్లు తెలిపారు.

# ఐటీ ఉద్యోగులకు టీకా

హైదరాబాద్: కొవిడ్-19 రెండో దశ విజృంభణ నేపథ్యంలో, ఐటీ పరిశ్రమ తమ ఉద్యోగులకు సాధ్యమైనంత తొందరగా టీకాలు వేయించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. దీనివల్ల వారు కార్యాలయాలకు వచ్చేందుకు వీలవుతుందని భావిస్తోంది. ఎక్కడినుంచైనా పని మరికొంత కాలం తప్పనిసరి కావడంతో, సంస్థలు అందుకు అనుగుణంగా ప్రణాళికలు వేసుకుంటున్నాయి. 18 ఏళ్లు నిండిన వారందరికీ మే 1 నుంచి టీకాలు అందుబాటులో ఉంటాయన్న ప్రభుత్వ ప్రకటన ఐటీ వర్గాలకు ఎంతో ఊరట కలిగిస్తోంది. ఐటీ ఉద్యోగుల సగటు వయసు 30 ఏళ్ల లోపు ఉంటుంది. ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల ఐటీ నిపుణులందరికీ టీకా వేసే అవకాశం లభిస్తుందని ఐటీ సంస్థలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగులకు టీకా వేయించేందుకు కంపెనీలు, ఐటీ పార్కుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు, ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నాయి.

ప్రభావం తక్కువే

కరోనా తొలి దశలో ఐటీ పరిశ్రమకు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ.. ప్రస్తుత రెండో దశ ఈ రంగంపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడం లేదు. ఉద్యోగులు ఇంటి నుంచి పని చేయడానికి అలవాటు పడటమే ఇందుకు కారణం. కొత్త ప్రాజెక్టులు పూర్తి చేయడంలోనూ ఇబ్బందులు ఎదురుకాలేదని ఐటీ సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ప్రస్తుత తీరులోనే మరికొంతకాలం కొనసాగినా ఇబ్బందేమీ ఉండదని భావిస్తున్నారు.

ఏడాది చివరి కల్లా

ప్రస్తుతం ఐటీ కార్యాలయాలకు వచ్చి పని చేస్తున్నవారు 10 శాతానికి మించడం లేదు. తప్పనిసరిగా ఆఫీసుకు రావాల్సిన వారే వీరిలో ఉంటున్నారు. హైదరాబాద్ సహా తెలంగాణాలో రాత్రివేళ కర్ఫ్యూ విధించినా, ఐటీ విధులను అత్యవసర సర్వీసుల్లో చేర్చడం వల్ల రాకపోకలకు అంతరాయం ఉండదు. మామూలుగా అయితే ఈ ఏడాది జులై నాటికి 30% మంది కార్యాలయాలకు వచ్చి పనిచేస్తారని సంస్థలు భావించాయి. కానీ, కరోనా రెండో దశతో ఇది ఇప్పుడే సాధ్యం కాకపోవచ్చు. టీకాలు వేయిస్తే.. డిసెంబరు నాటికి 70% మంది కార్యాలయాలకు వచ్చి పని చేస్తారని అంచనా వేస్తున్నాయి.

కరోనా ప్రభావం నుంచి ఐటీ రంగం ఊహించినదానికన్నా వేగంగా కోలుకుంది. దీంతో ప్రాంగణ నియామకాలపై ప్రతికూల ప్రభావం పడలేదు. 2020-21లో రెండుమూడు పెద్ద సంస్థలు దాదాపు 45 వేల మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నాయి.

# లాక్‌డౌన్ భయం.. ఖాళీ అవుతున్న నగరాలు



ఢిల్లీ : గత అనుభవాలను ఎవరూ మర్చిపోలేదు. చంటి పిల్లలను చంకనేసుకొని వందల కిలోమీటర్లు నడిచిన ఆ చేదు జ్ఞాపకాలు ఇంకా గుర్తున్నాయి. మరోసారి అదే తరహా ప్రమాదఘంటికలు మోగుతున్నాయి. రోజు రోజుకూ కరోనా కేసులు పెరిగిపోతూనే ఉన్నాయి. ఒక్కో రాష్ట్రం రాత్రి కర్ఫ్యూలు, లాక్‌డౌన్లు అంటూ ఆంక్షలు విధించడం మొదలెడుతోంది. దీంతో మరోసారి వలసకార్మికుల నెత్తిన పిడుగుపడినట్లయింది. గతంలో పడిన కష్టాలు మళ్లీ ఎదురవ్వకూడదనే ఉద్దేశంతో పొట్టకూటి కోసం పల్లెటూరిని విడిచి వచ్చిన వలసకార్మికులు మూటాముళ్లూ సర్దుకొని సొంత ఊళ్లకు బయలు దేరుతున్నారు.

**వెలవెలబోతున్న ఢిల్లీ, ముంబయి**

సరిగ్గా ఏడాది క్రితం ఎదురైన చేదు అనుభవం నుంచి కోలుకోకముందే.. కొవిడ్ రెండో దశ వ్యాప్తి ప్రకంపనలు సృష్టిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు, వాణిజ్య రాజధాని కొలువైన మహారాష్ట్ర గజగజ వణికిపోతోంది. మరోవైపు ఢిల్లీ సర్కారు 6 రోజుల లాక్‌డౌన్ విధించింది. ఆ వార్త వినగానే బస్ టెర్మినల్స్, రైల్వేస్టేషన్లు వలసకార్మికులతో కిటకిటలాడిపోయాయి. ఇది స్వల్ప లాక్‌డౌన్ మాత్రమేనని కార్మికులు ఢిల్లీని వదలి వెళ్లొద్దని సాక్షాత్తు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చెప్పినా.. కార్మికులు వినిపించుకునే పరిస్థితిలో లేరు. మరోవైపు మహారాష్ట్ర కూడా లాక్‌డౌన్ దిశగా అడుగులు వేస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ లాక్‌డౌన్‌ను చివరి అస్త్రంగా మాత్రమే ఉపయోగించాలని చెప్పినప్పటికీ రాష్ట్రాలు తమ జాగ్రత్తల్లో తాము ఉంటున్నాయి. దీంతో వలసకార్మికుల జీవితాలు అగమ్యగోచరంగా తయారయ్యాయి. దీంతో బతికుంటే బలుసాకు తిని బతకొచ్చనే ఉద్దేశంతో స్వస్థలాలకు పయనమవుతున్నారు.

**గుజరాత్‌లోనూ...**

ప్రధాని నరేంద్రమోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లోనూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. దీంతో కొన్ని జిల్లాల్లో స్వచ్ఛంద లాక్‌డౌన్‌లు విధిస్తున్నారు. దీంతో బతుకు తెరువుకోసం అహ్మదాబాద్, గాంధీనగర్ వంటి నగరాలకు వచ్చిన వలసకూలీలు ఊళ్లకు పయనమవుతున్నారు. వలసకార్మికుల కుటుంబాలతో వాపి రైల్వేస్టేషన్ జనసంద్రంగా మారింది. మరోవైపు వలసకార్మికుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

ఉత్తర్ ప్రదేశ్‌లో..

ఉత్తర్ ప్రదేశ్‌లో 2000 యాక్టివ్ కేసులు ఉన్న ప్రతి జిల్లాలోనూ వారాంతపు కర్ఫ్యూ విధించాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. దీనివల్ల వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చేసేది లేక.. కుటుంబ పోషణ కష్టమై చాలా కుటుంబాలు స్వస్థలాల బాట పడుతున్నాయి. అంతేకాకుండా ఢిల్లీ, మహారాష్ట్ర, రాజస్థాన్ నుంచి ఉత్తర్‌ప్రదేశ్ వచ్చే వలస కార్మికుల కోసం రవాణా ఏర్పాట్లు చేయాలని ఆదిత్యనాథ్ ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులను ఆదేశించింది.

**తెలుగు రాష్ట్రాలపైనా ప్రభావం**

లాక్‌డౌన్ భయం తెలుగు రాష్ట్రాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తోంది. తెలుగు రాష్ట్రాల నుంచి చాలా మంది ప్రజలు హైదరాబాద్ వచ్చి జీవనం సాగిస్తుంటారు. ఢిల్లీతోపాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలోనూ లాక్‌డౌన్ విధిస్తారన్న వార్తలు పుట్టుకొస్తుడంతో.. తెలంగాణలోనూ లాక్‌డౌన్ తప్పదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా కరోనా ఉద్ధృతి నేపథ్యంలో రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ విధించింది. మళ్లీ లాక్‌డౌన్ విధిస్తే రవాణా కష్టమవుతుందని, ముందుజాగ్రత్తగా పలువురు వలసకూలీలు సొంతూళ్లకు పయనమవుతున్నారు

# నేడే అప్పన్న వార్షిక కళ్యాణోత్సవం

**- ఏకాంతంగా స్వామివారి కళ్యాణం - భక్తులకు ఆన్‌లైన్‌లో వీక్షించే ఏర్పాటు**
**- సర్వం సిద్ధం చేసిన అధికారులు**




సింహాచలం : సింహగిరి పై వేంచేసియున్న శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం నేడు సింహాచలం ఆలయంలో వైభవంగా జరగనుంది.ఇందుకు సంబంధించిన వైదిక ఏర్పాట్లను ఆలయ అధికారులు పూర్తి చేశారు.అలాగే శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం జరిపేందుకు గురువారం నుంచే విశేష పూజాది కార్యక్రమాలు ప్రారంభించారు. కరోనా కారణంగా భక్తులందరూ ఆన్లైన్లో వీక్షించాలని ఇఓ ఎంవి సూర్య కళ తెలిపారు.అవసరమైన లైవ్ లింకులు సరఫరా చేస్తామని అన్నారు. అయితే స్వామి వారి కళ్యాణ అక్షింతలు, ప్రసాదం పోస్ట్ లో పంపిస్తామని, భక్తులు కూడా విరాళాలు ను ఆన్లైన్లో పంపించాలని కోరారు.కల్యాణం లో ఉత్సవ మూర్తులు ధరించాల్సిన ఆభరణాలు,పట్టు వస్త్రాలను అధికారులు ఆలయ అర్చక స్వాములు కు అందజేశారు.గురువారమే ఆలయ శుద్ధి నిర్వహించి ఉత్సవాలు లాంఛనంగా ప్రారంభించారు.ఆలయ ప్రధాన ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో అలంకరించారు.అలాగే ప్రొటోకాల్ లో వున్న అతికొద్దిమంది అతిథులకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. కల్యాణం లో ప్రధానమైన ఆకర్షణగా నిలిచే రథోత్సవం ను రద్దు చేశారు ప్రత్యమ్నాయ ఏర్పాటు చేశారు. ఏకాంతంగా నిరాడంబరంగా ఆలయంలోని ప్రత్యేక వేదికపై నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.

# కోవిడ్ వ్యాక్సినేషన్ కేంద్రాలను సందర్శించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : గురువారం నుండి కోవిడ్ టీకా రెండవ డోసు వేస్తున్న నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి అక్కయ్యపాలెం లో గల విద్యుత్ నగర్ కోవిడ్ వాక్సినేషన్ కేంద్రంను ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు సందర్శించారు. ఈ కేంద్రంలో ఎన్ని టీకాలు అందుబాటులో ఉన్నవి ఎంతమంది వచ్చారో అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 26 వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రెండవ డోస్ వాక్సిన్ వేయించుకున్న స్పీకర్



శ్రీకాకుళం : కోవిడ్ వ్యాప్తికి కారణమవుతున్న జన సమూహాలు, సామూహిక మార్కెట్ నిర్వహణను వికేంద్రీకరణ చేసేందుకు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డా. సీదిరి అప్పల రాజు ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. గురువారం ఉదయం 6:30 గంటలకు అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణ ప్రధాన రహదారులలో పారిశుద్య పనులు, మార్కెట్ ను మంత్రి పరిశీలించారు. పారిశుధ్య పనులను పరిశీలించిన మంత్రి కాశీబుగ్గ మార్కెట్ లో పరిశీలించి జన సమూహాలను చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి నుండే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మార్కెట్ ను బంకేశ్వరి ఆలయం నుండి కాశీబుగ్గ పెట్రోల్ బంక్ వైపు రోడ్లకు ఇరు వైపులా తరలించి మార్కెట్ ను వికేంద్రీకరించాలన్నారు. చిరు వ్యాపారులు దీనిపై పరిశీలించాలని కోరినప్పటికి కోవిడ్ నియంత్రణ దృష్ట్యా మార్కెట్ ను తరలించి వికేంద్రీకరణ చేయడం తప్పదని దీనిని అర్థం చేసుకోవాలని మంత్రి వారికి తెలియజేయడంతో సానుకూలంగా స్పందించారు. మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బందికి సూచన చేస్తూ మార్కెట్ తరలింపుపై వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలంతా గమనించాలని బంకేశ్వరి ఆలయం దగ్గరకు మార్కెట్ ను తరలించిన విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేసారు. నిత్యావసరాల కొనుగోలుకు ఇంటి నుండి ఒక్కరు మాత్రమే మార్కెట్ కు రావాలని, అనవసరంగా రోడ్లపై ఎవరు తిరగవద్దని, ప్రస్తుత పరిస్థితుల్లో స్వీయ నియంత్రణ మాత్రమే మనల్ని రక్షిస్తుందని అన్నారు.

ప్రజలంతా స్వీయ నిర్బంధంలో ఉండి కోవిడ్ నియంత్రణకు సహకరించాలని, తప్పని సరిగా మస్కులు ధరించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

# ప్రతి విద్యార్థి ప్రాణం మాకు ముఖ్యమే

## : మంత్రి ఆదిమూలపు

విజయవాడ : నారా లోకేష్ వాడిన పదజాలం తీవ్ర ఆక్షేపణీయమని ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్‌కు చదువు విలువ తెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి విధానాలు తెలుస్తాయని అన్నారు. లోకేష్ ముందుగా నిజా నిజాలు తెలుసుకోవాలని, లేకుంటే అతన్ని ఒక ఎర్రి నాయుడుగా జమకట్టే అవకాశం లేకపోలేదని హెచ్చరించారు. లోకేష్ లాగా ఎవరో ఫీజులు కడితే, ఎవరో పరీక్షలు రాస్తే స్టాన్ఫర్డ్ డిగ్రీ అని చెప్పుకోవట్లేదని, 4.5 లక్షల నూతన అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలలో జరిగాయని స్పష్టం చేశారు.

కోవిడ్ నేపథ్యంలో 1 నుంచి 9 వరకు తరగతులు నిర్వహించడం లేదని మంద్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. వేసవి సెలవులు ఏప్రిల్ 20 నుంచి ఇచ్చామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలన్నింటిలో 9వ తరగతి వరకు విద్యార్థులను హాస్టళ్ల నుంచి పంపించామని పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యపై మరొక సమీక్ష నిర్వహిస్తామని, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆరోగ్య భద్రత ముఖ్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పబ్బం గడుపుకోవాలని లోకేష్ మాట్లాడిన మాటలు విద్యార్థులను, తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నాయన్నారు. ప్రతి విద్యార్థి ప్రాణం తమకు ముఖ్యమేనని స్పష్టం చేశారు. కానీ ప్రతి పక్షాలకు మాత్రం ప్రభుత్వ చర్యలు కనిపించడం లేదని అన్నారు.

కోవిడ్ కాలంలో కూడా మాజీ సీఎం చంద్రబాబు వకీల్ సాబ్‌కు వకాల్తా పుచ్చుకున్నారని మండిపడ్డారు. తన తండ్రి వకీల్ సాబ్‌కు కోవిడ్ కాలంలో వకాల్తా పుచ్చుకున్నపుడు లోకేష్‌కు కోవిడ్ కనిపించలేదా అని ప్రశ్నించారు.

ఒక జూమ్ కాన్ఫరెన్స్ ద్వారానే విద్యార్థుల ఆరోగ్య బాధ్యత తీసుకుంటున్నారా అని లోకేష్ అనడం సరికాదన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు లోకేష్ ఒకసారి తెలుసుకోవాలన్నారు. లోకేష్ కనుక రాష్ట్రంలో ఉండి ఉంటే ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలిసి ఉండేవని, మంత్రివర్గ ఉపసంఘం సమావేశంపై రేపు సీఎం తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. బాధ్యత రహితంగా, రెచ్చగొట్టే విధంగా నారా లోకేష్ మాటలున్నాయని విమర్శించారు.

# ఏసీబీ వలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్...



విశాఖపట్నం : జీవీఎంసీ జోన్ -6 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.వి.వెంకట్ రావు 34 వేలు లంచం తీసుకుంటూ గురువారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఈ మేరకు జీవీఎంసీ 70 వ వార్డు పరిథి లో 34 లక్షల వ్యయంతో నిర్మించిన వరద నీటి ప్రవాహమునకు అడ్డు కట్టల కాంట్రాక్టు కు సంభందించి కాంట్రాక్టు డబ్బు మంజూరుకోరకు కాంట్రాక్టర్ ఆర్.అప్పల నాయుడు దరఖాస్తు పెట్టుకోగా నిర్మాణ పరిశీలనకు దరఖాస్తు ప్రక్రియ పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.వి.వెంకట్ రావు లంచం డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ ఆర్.అప్పల నాయుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాడు.

ఎసిబి అధికారులు గురువారం ఈ .ఈ వెంకట్ రావు వేపగుంట జీవీఎంసీ జోన్ -6 తనకార్యాలయంలో 34 వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

ఈ ఈ వెంకట్ రావు ను అదుపులోకి తీసుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు అతడిని ఎసిబి కోర్టులో హాజరు పరచి రిమాండు కు తరలిస్తమని వెల్లడించారు . ఇదిలా వుండగా ఈ .ఈ వెంకట్ రావు ఈనెల 30 న పదవి విరమణ చేయనున్నారు .

# జివిఎంసి కమిషనర్ డా.సృజన ఆకస్మిక పర్యటన



భీమునిపట్నం : జివిఎంసి కమీషనర్ డా. సృజన భీమిలి జోన్. మూడవ వార్డ్ ఎగువపేట, నమ్మివానిపేట గ్రామంలో ఆకస్మిక పర్యటన చేసి పారిశుధ్యం, మంచినీటి వసతులు, కోవిడ్ వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు వంటి విషయా లపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎగువపేట ప్రజలు మంచినీరు సమస్య ఎక్కువగా ఉందని రోజూ కుళాయిలు వస్తున్నప్పటికీ ఒక కనెక్షన్ కి ఒక డ్రమ్ము కంటే నీరు ఎక్కువగా రావడం లేదనీ , ఎండాకాలంలో అయితే రోజూ కుళాయిలు రావనీ తక్కువ నీరు రావడం వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ట్యాంక్ ల ద్వారా నీరు సప్లై చేస్తున్నప్పటికీ సరిపడా రావడం లేదని, వర్షాకాలంలో అయితే బురద నీరు వస్తుందని వాపోయారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు జీవీఎంసీ కమీషనర్ కి ఇచ్చిన రిపోర్ట్ లో పారిశుధ్య కార్మికులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ భీమిలి జోన్ లో పారిశుధ్యం లోపం కనిపిస్తుందని అన్నారు. భీమిలి జోన్ లో 4 వార్డులు ఉన్నాయని, జనాభా ప్రాతిపదికన తీసుకుంటే ఇంకా 170 మంది పారిశుధ్య కార్మికులు ఈ జోన్ కి అవసరం ఉంటుందని అన్నారు. దీనిపై స్పందించిన కమీషనర్ మొత్తము అన్ని జోన్లలో కూడా ఈ సమస్య ఉందని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. మహిళలు చెప్పిన మంచినీటి సమస్యను కూడా పరిష్కారం అయ్యేవిధంగా ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. అదేవిధంగా కోవిడ్ వ్యాప్తి చెందుతున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్యులు, జోనల్ అధికారుల సూచనలు పాటిస్తూ మీరుకూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితిలో చెత్తను రోడ్డు పై వేయొద్దని అన్నారు. పరిశుభ్రతను పాటించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అనంతరం

నమ్మివానిపేట కంపోస్ట్ యార్డ్ ను సందర్శించి తడి పొడి వ్యర్థాల నిర్వహణ ను పరిశీలిం చి సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. వర్మి కంపోస్ట్, విండీస్ కంపోస్ట్ యూనిట్ లను పరిశిలించారు.

ఈ కార్యక్రమంలో , జోనల్ కమీషనర్ సిహెచ్.గోవిందరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, మేస్త్రీ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

**జివిఎంసి అధికారులు పట్టించుకోండి**

జివిఎంసి భీమిలి జోన్ రాజుల తాళ్ళవలస లో అపార్ట్మెంట్ ల ముందు చెత్త కుండీలో చెత్త నిండిపోయిన జివిఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని అపార్ట్మెంట్ వాసులు వాపోతున్నారు. ఒకపక్క కరోనా ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అధికారులు కు ఎన్నిసార్లు ఈ విషయంపై చెప్పిన పట్టించుకోకుండా ఉండడం బాధాకరమని తెలిపారు. చెత్త కుండీ నిం డి పోయి చాలా దుర్వాసన వస్తుండడంతో చాలా మంది అనారోగ్యం బారిన పడుతున్నామనీ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అంతేకాకుండా అక్కడ చెత్త ఉండడంతో ఆవులు వాటిని తినడం వలన మృత్యువాత పడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా అధికారులు గుర్తించి చెత్తను తీసివేయించాలనీ సంబందిత అధికారులను కోరారు.

# పర్యావరణం పెంపొందించడమే 'ఎర్త్‌డే' ధ్యేయం

**- జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు జివియంసి కమిషనర్ డా. సృజన**





విశాఖపట్నం : ఎర్త్ డే సందర్భంగా గౌరవనీయ మేయర్ శ్రీమతి గోలగాణి హరి వెంకట కుమారి మరియు కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఎఎస్ పౌరులకు సందేశాలను అందజేశారు. ఈ సంవత్సరం ఎర్త్ డే థీమ్ 'మన భూమిని పునరుద్ధరించు'. ఇది భూమి యొక్క సహజ ప్రక్రియలు, అభివృద్ధి చెందుతున్న హరిత సాంకేతికతలు మరియు ప్రపంచ పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించగల వినూత్న ఆలోచనలను మరియు వాతావరణ మార్పులపై నిరంతర దృష్టిని పరిశీలిస్తుంది. గౌరవనీయ మేయర్ శ్రీమతి గోలగాణి హరి వెంకట కుమారి పౌరులను అభివృద్ధి కార్యక్రమాలలో మరియు పర్యావరణం సహజ వనరుల పరిరక్షణలో పాల్గొనాలని అభ్యర్థించారు. మన భూమిని పునరుద్ధరించే దిశగా ప్రతి పౌరుడు ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని కమిషనర్ జివిఎంసి డాక్టర్ జి. శ్రీజన అన్నారు. భూమి యొక్క పర్యావరణానికి సంబంధించిన అవగాహనను ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా ఎర్త్ డే జరుపుకుంటారు. భూమిని పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. ప్రజల భాగస్వామ్యం లేకుండా శుభ్రమైన, హరిత మరియు స్వచ్ఛమైన భూమి యొక్క లక్ష్యాలను సాధించలేము. ఎర్త్ డే వేడుక చాలా ముఖ్యమైనది.

జివిఎంసి అమలు చేస్తున్న యు.ఎన్.డి.పి - ప్రభుత్వ (యూ.ఎస్.ఏ.ఐ.డి) భాగస్వామ్య ప్రాజెక్టులో భాగంగా కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఎఎస్ 'సస్టైనబిలిటీ అండ్ రెసిలెన్స్ ప్రోగ్రామ్ (ఎస్ఆర్‌పి)' కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలిక సుస్థిర అభివృద్ధి సాధించడానికి సంస్థాగత బలోపేతం, పాలన మరియు వివిధ అభివృద్ధి కార్యకలాపాలలో నగరానికి తోడ్పడుతుంది. ఈ కార్యక్రమాన్ని 'సస్టైనబిలిటీ అండ్ రెసిలెన్స్ యూనిట్ (ఎస్ఆర్‌యు)' మరియు దాని రాబోయే నాలుగు శాఖలు ఎన్విరాన్‌మెంట్ సెల్, క్లైమేట్ సెల్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ మరియు మానవ వనరుల అభివృద్ధి సెల్ అమలు చేయును. గౌరవనీయ మేయర్ ఈ కార్యక్రమానికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు.

మరియు ఆమె మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అదనపు కమిషనర్లు శ్రీమతి ఆశా జ్యోతి మరియు డాక్టర్ వి. సన్యాసి రావు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారు మరియు ఇతర హెచ్‌ఓడిలు మరియు ముఖ్య అధికారులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com